కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
మంగళవారం 26 డిసెంబర్ 2023 16 పేజీలు


## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



8లో...

# గుర్తింపు ఎన్నికలకు సర్వం సిద్ధం




2 లో...

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. ఈ నెల 27వ తేదీ బుధవారం కేంద్ర కార్మిక శాఖ ఆధ్వర్యంలో రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు జరుగనున్నాయి. మొత్తం అన్ని ఏరియాల్లో 39,773 మంది ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. సింగరేణిలో మొట్టమొదటిసారిగా సెప్టెంబర్ 09, 1998న, చివరగా అక్టోబర్ 10, 2017న గుర్తింపు ఎన్నికలు జరిగాయి.



ఇప్పుడు ఏడో దఫా జరుగుతున్న గుర్తింపు ఎన్నికల ప్రక్రియలో మొత్తం 13 యూనియన్లు ఎన్నికల్లో పోటీ పడుతున్నాయి. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయి.

### ఆరు హామీలకు దరఖాస్తులు మరి

## కొత్త రేషన్ కార్డుల మాటేమిటి

- రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి
- రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారులను గుర్తించాలి
- ముస్లిం దేశాలే నిషేధించిన తబ్లిక్ జమాతేకు నిధులెట్లా ఇస్తారు?
- ప్రభుత్వం తక్షణమే నిధులను ఉపసంహరించుకోవాలి
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్



2వపేజీలో...

**కరీంనగర్, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల మేనిఫెస్టోలోని ప్రధానమైన ఆరు హామీలను అమలు చేసేందుకు దరఖాస్తులను స్వీకరణకు రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ ప్రకటించడాన్ని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ స్వాగతించారు. అయితే తెల్ల రేషన్ కార్డే అందుకు ప్రధాన అర్హతగా పేర్కొనడం పట్ల సందేహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గత పదేళ్లుగా ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. ఇప్పటికే 10 లక్షల కుటుంబాలు రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నాయని, ఇంకా లక్షలాది కుటుంబాలు కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకునేందుకు వేచి చూస్తున్నారని ఆయన చెప్పారు.

### చిన్నారిని బావిలో తోసి

## తల్లి ఆత్మహత్య

- కుటుంబ కలహాలతో మనస్థాపం చెంది బలవణ్మరణం
- తల్లి మరణంతో అనాథలుగా ఇద్దరు కవల కుమారులు





2లో...

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిన్న కుటుంబ గొడవ చిలికి చిలికి ఒకరి ఆత్మహత్యకు మరొకరి బలవంతపు చావుకి దారి తీసిన ఘటన చిగురుమామిడి మండలం రామంచ గ్రామంలో జరిగింది.

## హైదరాబాద్ తరహాలో మంథనిలో ఐటీ, పరిశ్రమల ఏర్పాటుకు కృషి

- నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనకు ప్రత్యేక ప్రణాళికలు
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు

**మంథని - ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ శివారు ప్రాంతంలో తరహాలో మంథని నియోజకవర్గంలో ఐటీ, పరిశ్రమల ఏర్పాటుకు తాను ప్రణాళికాబద్దంగా ముందుకు సాగుతున్నట్లు రాష్ట ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. సోమవారం మంథనిలో క్రిస్‌మస్ వేడుకల్లో పాల్గొన్న ఆయన మంథని నియోజకవర్గంలోని నిరుద్యోగుల గురించి మాట్లాడారు.



2లో...

# ఆరు హామీలకు దరఖాస్తులు మరి కొత్త రేషన్ కార్డుల మాటేమిటి

మొదటి పేజి తురువాయి..





తక్షణమే కొత్త రేషన్ కార్డుల మంజూరుకు దరఖాస్తులను ఆహ్వానించాలని ఆయన కోరారు. దీంతో పాటు రాజకీయాలకు అతీతంగా నిజమైన లబ్ధిదారులను గుర్తించి 6 పథకాలను అమలు చేసేందుకు అన్ని రాజకీయ పార్టీలను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని కోరారు. మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి జయంతిని పురస్కరించుకుని సోమవారం కరీంనగర్ జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో సుపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వాజ్పేయి దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. పదవుల కోసం ఎంతటికైనా దిగజారే వ్యక్తులు, పార్టీలున్న ఈరోజుల్లో నమ్మిన సిద్ధాంతం కోసం, విలువల కోసం ప్రధానమంత్రి వంటి అత్యున్నత పదవులనే త్రుణ ప్రాయంగా వదిలేసుకున్న మహా నాయకుడు వాజ్పేయి అని కొనియాడారు. ప్రజాస్వామ్య ఫలాలను అట్టడుగునున్న పేదవాడి వరకు తీసుకెళ్లాలనే శ్యామా ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆలోచనలను సిద్ధాంతాలతోపాటు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను తప్పకుండా అమలు చేసిన గొప్ప నాయకుడు వాజ్పేయి అని తెలిపారు. జన సంఘ్ అధ్యక్షుడిగా కొనసాగుతున్న క్రమంలో ఇందిరాగాంధీ విధించిన ఎమెర్జెన్సీకి వ్యతిరేకంగా దేశమంతా జరిగిన కాంగ్రెస్ వ్యతిరేక ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించడమే కాకుండా జనతా పార్టీ అలయన్స్ ప్రభుత్వ ఏర్పాటులో చురుకైన పాత్ర పోషించిన నాయకుడు వాజ్పేయి అని గుర్తు చేశారు. నాటి ప్రభుత్వంలో చేరినప్పటికీ జన సంఘ్‌లో ఉన్న వాళ్లు ఆర్ఎస్ఎస్ సభ్యత్వం వదులుకోవాలంటూ ఒత్తిళ్ళు రావడంతో తమకు పదవులు ముఖ్యం కాదని, రాజీనామా చేసి బయటకు వచ్చి సిద్ధాంత నిబద్ధతను చాటి చెప్పి బీజేపీని నెలకొల్పిన గొప్ప నాయకుడు వాజ్పేయి అని స్పష్టం చేశారు. 2 ఎంపీ సీట్లకే పరిమితమైన బీజేపీని ఆ తరువాత ప్రభుత్వంలోకి తీసుకొచ్చేందుకు అలుపెరగని పోరాటం చేసి మూడు సార్లు ప్రధాని పదవిని చేపట్టి అవినీతి మచ్చలేకుండా నిజాయితీగా, పారదర్శకంగా ప్రజారంజకంగా పాలించిన నేత వాజ్పేయి అని అన్నారు. అంతకుముందు దేశాన్ని నడిపిన పాలకులు ఎంపీలను కొనుగోలు చేసి ఐదేళ్లపాటు ప్రభుత్వాన్ని నడిపి ప్రజాస్వామ్య విలువలకు పాతరేసిన దాఖలాలున్నప్పటికీ, నేను ప్రజల వద్దకే వెళతానే తప్ప ఇట్టాంటి నీతిమాలిన పనులు చేయబోనంటూ ఏకంగా అత్యున్నత ప్రధానమంత్రి పదవినే వదులుకుని తిరిగి ఎన్నికల్లోకి వెళ్లి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నిజాయితీపరుడు వాజ్పేయి అన్నారు. ఆయన జీవితం నేటి రాజకీయ నేతలకు, పాలకవర్గాలకు ఆదర్శనీయమన్నారు. గాంధీజి కలలు కన్న రామ రాజ్యం, గ్రామ స్వరాజ్య స్థాపన కోసం నిరంతరం పరితపించి అమలు చేసిన మహనీయుడు, గ్రామీణ సడక్ యోజనతో దేశంలోని అన్ని మారుమూల గ్రామాలకు రోడ్లు వేసిన ఘనత వాజ్పేయికే దక్కిందన్నారు. నిజం చెప్పాలంటే వాజ్పేయి నిజమైన వారసుడు ప్రధానమంత్రి నరేంద్రమోడి అని అభివర్ణించారు. మహనీయులను గుర్తుంచుకోవడమంటే వారి జయంతి, వర్ధంతిలు జరుపుకోవడానికే పరిమితం కాదని ప్రధాని నరేంద్ర మోడీ నిరూపిస్తున్నారని స్పష్టం చేశారు. దేశాన్ని అర్ధశతాబ్దానికిపైగా పాలించిన కాంగ్రెస్ నేతల పాలనలో ప్రభుత్వం లబ్ధిదారులకు రూపాయి విడుదల చేస్తే అందులో 15 పైసలు మాత్రమే వారికి అందేదని ఆరోపించారు. పాలనలో అవినీతికి పూర్తిగా అడ్డుకట్ట వేయాలని, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ఏరుగా లబ్ధిదారులకు అందజేయాలనే మహా సంకల్పంతో జీరో బ్యాలెన్స్‌తో కొట్లాది మంది పేదలకు బ్యాంకు అకౌంట్లను తెరిపించిన ప్రజలకు నేరుగా వారి ఖాతాలోకే నగదు బదిలీ చేస్తున్న గొప్ప నాయకుడు మోడీ అని కొనియాడారు. గ్యాస్ సబ్సిడీ, కిసాన్ సమ్మాన్ నిధి, పెన్షన్లు సహా అనేక నగదు బదిలీ పథకాలన్నీ దళారుల ప్రమేయం లేకుండా నేరుగా పేదల ఖాతాల్లోకి పడుతున్నాయంటే అది మోడీ కృషి అని అన్నారు. 2 వందల 25 కోట్లకుపైగా కరోనా డోసులతో దేశ ప్రజల ప్రాణాలను కాపాడిన ప్రాణదాత మోడీ అని తెలిపారు. అలాంటి వ్యక్తి మళ్లీ ప్రధాని కావడం ఈ దేశానికి అవసరం అని, అందుకే రాబోయే ఎన్నికల్లో బీజేపీకి భారీ మెజారిటీ అందించి ముచ్చటగా మూడోసారి మోడీని ప్రధానిని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో 6 గ్యారంటీలను 100 రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చారని, అందుకోసం దరఖాస్తులను ఆహ్వానించడాన్ని బీజేపీ పక్షాన బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగా దరఖాస్తులకే పరిమితం కావొద్దన్నారు. బీఆర్ఎస్ పార్టీ గతంలో నమ్మించి మోసం చేసిందన్నారు. హామీలిచ్చి చేతులు దులుపుకోవడం వల్లే ఆ పార్టీని ప్రజలు తిరస్కరించారని, మళ్ళీ ఆ తప్పు కాంగ్రెస్ చేయొద్దన్నారు. నిజమైన లబ్ధిదారులను గుర్తించే విషయంలో రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలను, ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలని కోరారు. కొత్త రేషన్ కార్డులు ఎప్పుడిస్తారో, ఎప్పటిలోగా ఈ ప్రక్రియను పూర్తి చేసి కాంగ్రెస్ 6 పథకాలను అందిస్తారో కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రాంతీయ పార్టీ, అసెంబ్లీ ఎన్నికల్లోనే ఆ పార్టీని ప్రజలు తిరస్కరించారని ఎద్దేవా చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీ పోటీదారు కానేకాదన్నారు. ఎంపీ ఎన్నికలంటేనే మోడీ ఎన్నికలనే భావన ప్రజాల్లో ఉందన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ అత్యధిక మెజారిటీ స్థానాలు గెలుచుకోవడం తథ్యమన్నారు. బీఆర్ఎస్‌ను ప్రజలు ఓడించినా కేసీఆర్ కొడుకును అహంకారం తగ్గలేదన్నారు. ఇంకా అధికారంలో ఉన్నట్లుగా భ్రమల్లో ఉంటూ మాట్లాడుతున్నడని ఆరోపించారు. శ్వేత పత్రం, స్వేద పత్రం అంటు అక్షరాలు మార్చి ఒకరికొకరు పత్రాలు రిలీజ్ చేసుకుంటున్నరని విమర్శించారు. 50 లక్షల కోట్ల ఆస్తులు సృష్టిస్తే తెలంగాణలో 6.75 లక్షల కోట్ల అప్పులు ఎట్లా చేశారు? భూములెందుకు కేసీఆర్ అమ్ముకున్నడు? జీతాలెందుకు ఇవ్వలేపోయిండు? బహుశా కేసీఆర్ కుటుంబమే తెలంగాణను అడ్డుపెట్టుకుని 50 లక్షల కోట్ల ఆస్తులు సంపాదించుకుని విదేశాల్లో పెట్టుబడులు పెట్టుకున్నట్లున్నరని బండి సంజయ్ ఆరోపించారు. ముస్లిం దేశాలే నిషేధించిన తబ్లిక్ జమాతే సంస్థ సమావేశాలకు ప్రభుత్వం నిధులెట్లా విడుదల చేస్తుంది? దీనివల్ల ముస్లిం పేద సమాజానికి ఏమైనా ఉపయోగం ఉందా అని ప్రశ్నించారు. ఉగ్రవాదులను తయారు చేయడంతో పాటు బలవంతపు మతమార్పిళ్లకు పాల్పడే సంస్థ తబ్లిక్ జమాతే సంస్థకు నిధులివ్వడం వెనుక ఉద్దేశమేంటో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేయాలన్నారు. స్మార్ట్ సిటీలో రూ.130 కోట్ల నిధుల గోల్ మాల్‌పై స్పందించారు. బీజేపీ ఎప్పటి నుండో చెప్తున్న నాటి రాష్ట్ర బిఆర్ఎస్ ప్రభుత్వం విచారణ జరపలేదన్నారు. ఇప్పటికైనా స్పందించినందుకు సంతోషమని, దీనిపై బీజేపీ పోరాడుతుందన్నారు. అక్రమాలకు పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకునేదాకా ఉద్యమిస్తమన్నారు.

# గుర్తింపు ఎన్నికలకు సర్వం సిద్ధం

మొదటి పేజి తురువాయి..

కేంద్ర కార్మిక శాఖ గుర్తించిన విధంగా సింగరేణిలో 11 ఏరియాలలో 84 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో కార్పొరేట్ ఏరియా సింగరేణి భవన్ హైదరాబాద్‌లో 04 పోలింగ్ కేంద్రాలు, కొత్తగూడెం రుద్రంపూర్‌లో 06, ఇల్లందులో 03, మణుగూర్‌లో 07, ఆర్జీ 1లో 11, ఆర్జీ 2లో 06, ఆర్జీ 3లో (అడ్రియాలను కలుపుకొని) 06, భూపాలపల్లిలో 09, బెల్లంపల్లిలో 05, మందమర్రిలో 11, శ్రీరాంపూర్ ఏరియాలో 15 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ ఎన్నికలు సాధారణ ఎన్నికల పద్ధతిలోనే నిర్వహించడం జరుగుతుంది. పోలింగ్, పోలీస్, కౌంటింగ్ సిబ్బందిని ఆరు జిల్లాల కలెక్టర్ల కార్యాలయం వారు ప్రతిపాదించిన రెవెన్యూ, ఇతర ప్రభుత్వ శాఖల నుంచి నియమించారు. ఈ నెల 23న పోలింగ్ సిబ్బందికి, కౌంటింగ్ సిబ్బందికి కొత్తగూడెం, రామగుండం, మందమర్రి, భూపాలపల్లిలలో రీజియన్‌ల వారీగా శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులను ఆయా జిల్లాలకు సంబంధించిన ఆర్డీఓ స్థాయి అధికారి, కేంద్ర కార్మిక శాఖ నుంచి రీజనల్ లేబర్ కమీషనర్ (సెంట్రల్), అసిస్టెంట్ లేబర్ కమీషనర్ (సెంట్రల్), అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, లేబర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి సెంట్రల్ నిర్వహించారు. ఈ నెల 27న ఎన్నికలు నిర్వహించేందుకు వీలుగా కేంద్ర కార ఇమక శాఖకు సంబంధించిన అధికారులు మొత్తం ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఆయా జిల్లా కలెక్టర్లు నియమించిన ఆర్డీఓ స్థాయి అధికారులు, తహశీల్దార్లు, తగినంత పోలీసు సిబ్బంది కూడా కంపెనీ వ్యాప్తంగా ఆరు జిల్లాలో జరుగుతున్న కార్మిక సంఘాల ఎన్నికలు సాఫీగా జరిగేలా చూసేందుకు సంసిద్ధంగా ఉన్నారు. సింగరేణి యాజమాన్యం అందరినీ సమన్వయం చేసుకుంటూ గుర్తింపు ఎన్నికల నిర్వహణ కోసం అన్ని ఏరియాలల ఏర్పాట్లను పూర్తి చేసింది. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈ నెల 27న ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు నిర్వహించే ఎన్నికలలో ఎన్‌సిడబ్ల్యూఎ ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ప్రతి ఓటరు తమ గుర్తింపు కార్డును వెంట తీసుకొని, ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. గతంలో 6 దఫాలుగా ఎన్నికలు నిర్వహించిన విధంగానే ఈ సారి కూడా శాంతియుత, సుహృద్భావ వాతావరణంలో నిర్వహించేందుకు కార్మికులు, కార్మిక సంఘాలు, అధికారులు, ప్రభుత్వం పంపిణీ కేంద్ర కార్మిక శాఖ అధికారులు, రెవెన్యూ, పోలీస్, ప్రెస్ సిబ్బంది సహకరించాలని యాజమాన్యం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసింది.

# చిన్నారిని బావిలో తోసి తల్లి ఆత్మహత్య

మొదటి పేజి తురువాయి..

పోలీసులు, మృతురాలి తల్లి ఓదవ్వ ఫిర్యాధు మేరకు ములుపాల అంజలి (28) తన కూతురు ములుపాలు తనుశ్రీ (05)తో సోమవారం రోజున ఉదయం ఆరు గంటల సమయంలో గృహావసర నిమిత్తం పశువుల పేడ తీసుకురావటానికి ఇంటి నుండి బయటకు వెళ్ళి చాలా సమయం వరకు ఇంటికి రాకపోయేసరికి కుటుంబ సభ్యులు వెతకగా, ఇదే గ్రామ శివారులో గల బీరప్ప గుడికి దగ్గరలో ఉన్న వ్యవసాయ బావిలో చూడగా అంజలి తన కూతురు తనుశ్రీలు ఇద్దరు అందులో శవమై తేలి కనిపించారని వారు తెలిపారు. మృతురాలు కుటుంబ కలహాలతో మనస్థాపానికి గురై తన కూతురితో సహా బావిలోకి దూకి ఆత్మహత్య చేసుకొని బలవణ్మరణం చెందినట్లు మృతురాలి తల్లి ఓదవ్వ ఇచ్చిన ఫిర్యాధు ఆధారంగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బండి రాజేష్ తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు. మృతురాలికి భర్త, ఇద్దరు కవల పిల్లలు కూడా ఉన్నారు. తల్లి మరణంతో ఇద్దరు కుమారులు అనాధలుగా మారడంతో కుటుంబంలో విషాద చాయలు అలుముకున్నాయి. ఒకే కుటుంబంలో ఇద్దరు ఒకే రోజున మరణించిన సంఘటన చూసిన గ్రామస్థులు అయ్యో పాపం అని నిట్టూరుస్తున్నారు. అభం శుభం తెలియని చిన్నారి తనుశ్రీ బలవణ్మరణానికి గురైన మృతదేహం చూసిన మహిళలు గొల్లున రోధించిన తీరు అందరిని కంటతడి పెట్టించాయి.



# హైదరాబాద్ తరహాలో మంథనిలో ఐటీ, పరిశ్రమల ఏర్పాటుకు కృషి

మొదటి పేజి తురువాయి..

మంథని నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు సరైన ఉపాధి మార్గం చూపించటానికి తనకు కేటాయించిన శాఖ పక్షాన చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నాయని దీనికోసం మంథని ప్రాంతంలోని నిరుద్యోగ యువతకు అవరసరమైయే విధంగా పరిశ్రమలను ఏర్పాటు చేయటానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటామన్నారు. హైదరాబాద్ శివారు ప్రాంతంలో ఏర్పాటుచేసిన పలు కంపెనీలతో మాట్లాడి వాటికి సంబంధించిన బ్రాంచిలను మంథని నియోజకవర్గంలో ఏర్పాటు చేసేవిధంగా చూస్తామని ఆయన అన్నారు. మంథని నియోజకవర్గంలో పరిశ్రమలకు అనువైన ప్రాంతాలు అనేకం ఉన్నాయని ఇక్కడ బొగ్గు, నీరు మొదలైన సహజ సంపదలు పుష్కలంగా ఉన్నాయని ఆయన అన్నారు. మంథనిలో ఐటీ, పరిశ్రమలను ఏర్పాటు చేసేవిధంగా ఒక అధ్యయన కమిటీని ఏర్పాటు చేసేవిధంగా చూస్తామన్నారు. రానున్న ఐదు సంవత్సరాల్లో మంథని ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉంటాయన్నారు. తాను ఎన్నికల ప్రచారంలో కూద మంథని ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని చెప్పినట్లు ఆయన గుర్తు చేశారు. ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు మంథనిలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని చెప ్పటంతో మంథని నియోజకవర్గంలోని నిరుద్యోగుల్లో ఆశలు చిగురించాయి.




# వేములవాడ పట్టణంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**- వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ పట్టణంలో క్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. క్రిస్మస్ సందర్భంగా ఏసు క్రీస్తు ప్రార్థనలతో చర్చిలన్నీ కళకళలాడాయి. ఆదివారం రాత్రి నుంచే చర్చిల్లో సందడి మొదలైంది. అనేక చోట్ల సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్‌లో గల చర్చిలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. క్రిస్టియన్ సోదరులు ఆది శ్రీనివాస్‌ను పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబురాలు జరిపారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభువు ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

శంకరపట్నం, ప్రభాత వార్త:



జర్నలిస్టుల సమస్యలను సిఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి వెంటనే పరిష్కరించాలని సామాజిక కార్యకర్త కొరిమి వెంకటస్వామి కోరారు. శంకరపట్నం మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల ప్రాణాలకు తెగించి పోరాడారని పేర్కొన్నారు. తెలంగాణ కోసం అవకాశం కల్పించాలని ఆయన కోరారు. తెలంగాణ కోసం పోరాడిన ప్రతి ఒక్క జర్నలిస్టును 300 గజాల ఇంటి స్థలం కేటాయించాలని పేర్కొ న్నారు. తెలంగాణ ఉద్యమంలో పోరాడిన ప్రతి జర్నలిస్టులను స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమకారుల మీద ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో అక్రమంగా నమోదైన కేసులను ఎత్తివేయాలని ఆయన అభ్యర్థించారు. జర్నలిస్టులను వారి కుటుంబానికి 20 లక్షల వరకు అన్ని కార్పొరేట్ హాస్పటల్ లో సౌకర్యం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల పిల్లల చదువుకు ఆర్థిక ప్రోత్సాహకాలు అందించాలని కోరారు. విశ్రాంతి జర్నలిస్టులకు నెలకు 5వేల గౌరవ వేతనం ఇవ్వాలని ఆయన కోరారు. మాజీ సిఎం కేసీఆర్ విలేకరుల పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంభించారని విమర్శించారు. జర్నలిస్టుల ఇండ్ల సమస్యల కొరకు స్థలాల కోసం పదేళ్ళుగా పోరాటం చేస్తుంటే పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. 9 ఏళ్ళుగా జర్నలిస్టుల సంక్షేమాన్ని పూర్తిగా కేసీఆర్ విస్మరించారని, తమ సమస్యలను సానుకూలంగా స్పందించి జర్నలిస్టు సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు.

## కమలాపూర్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**-వేడుకల్లో పాల్గొన్న వొడితల ప్రణవ్**

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల కేంద్రంలో క్రిస్టియన్ సోదరీ, సోదరీమణులు క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ క్రిస్మస్ వేడుకలను హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ పాల్గొన్నారు. మండల కేంద్రంలోని పలు చర్చిలలో క్రిస్మస్ సోదరీ, సోదరీమణులతో ప్రార్ధనలు చేసి కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న పిల్లల నుండి పెద్దవాళ్ళ వరకు ఎంతో సంతోషంగా ఈ పండుగ జరుపుకుంటారు. క్రిస్మస్ పండుగ అంటే నాకు ఇష్టం అని ప్రణవ్ అన్నారు. క్రైస్తవులకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్ధతు ఉంటుందని, మీ అందరి సమక్షంలో క్రిస్మస్ వేడుకలను జరుపుకోవడం చాలా సంతోషం ఉందని అన్నారు. ఈ సందర్భంగా పాస్టర్లు ప్రణవ్ కు ఆశీర్వాదం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుండపు చరణ్ పటేల్, టిపిసిసి కో ఆర్డినేటర్ తౌటం రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దేశిని ఐలయ్య గౌడ్, రెక్కల నారాయణ రెడ్డి, బాలపురి కనక రత్నం, నాంపల్లి ప్రభాకర్, కొండపాక మనీష్, ఆడపు విజయ, వాసాల శ్రీనివాస్, హనుమాన్ ప్రసాద్, అర్వపల్లి తిరుపతి, అబ్బురవేణి అనిల్, అంకార్ అశోక్, మస్న చంద్రశేఖర్, పుల్ల సునీల్, పుల్ల నవీన్, పుల్ల నవీన్, మాట్ల వెంకటేష్, క్రిస్టియన్ సోదరీ, సోదరీమణులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి 99వ జయంతి వేడుకలు..

జమ్మికుంట, ప్రభాత వార్త:



మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పాయి 99వ జయంతి వేడుకలను బిజెపి జమ్మికుంట పట్టణ శాఖ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్‌పాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి 5 దశాబ్ధాలకు పైగా ప్రజాప్రతినిధిగా, నాయకుడిగా సేవలిందిచారని, ఆయన ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో భారతదేశ ప్రోక్రాన్ - 2 అను పరీక్షలు నిర్వహించిందని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం 2014 లో వాజ్‌పేయి జన్మదినోత్సవాన్ని సుపరిపాలన దివాస్ గా గుర్తించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జీడి మల్లేష్, కోరే రవీందర్, పల్లపు రవి, అప్పం మధు, మోతే స్వామి, ఇటికల స్వరూప, కొండే నాగేష్, మోడెం రాజు, గర్రెపల్లి నిరూపారాణి, బచ్చు శివ కుమార్, అప్పల రవీందర్, నాగపురి విజయ్, వేముల జగన్, కనుమల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మనుస్మృతి భావాలనుప్రతిఘటించాలి

మిర్యాలగూడ, డిసెంబర్ 25 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలోని ఈదులగూడెం సెంటర్లో కెవిపిఎస్ అధ్వర్యంలో సోమవారం మనస్మృతి దహన దివాస్ కంట్రోల్‌తో పనిచేస్తున్న కేంద్ర బిజెపి సర్కార్ రాజ్యాంగం రద్దకు చేస్తున్న కుట్రలను తిప్పికొడుతూ మనుషుల మధ్య ధ్వేషాన్ని నింపి అనైక్యతను సృష్టించిన మనుస్మృతిని భావాలను ప్రతిఘటించాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటి సభ్యులు రెముడాల పరుశురాములు అన్నారు.

## నేరాలు-దారుణాలు

### ఊపిరితిత్తుల వ్యాధితో యువకుడు మృతి

**- నర్సింగాపూర్ గ్రామంలో విషాదం**

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన పూదూరి జలంధర్ (23) అనే యువకుడు ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధితో సోమవారం మృతి చెందాడు. జలంధర్ ఊపిరితిత్తుల వ్యాధితో గత కొద్ది రోజుల నుంచి బాధ పడుతుండగా, కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లో ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ జలంధర్ మృతి చెందాడు. మృతుడు జలంధర్‌కు భార్య మల్లేశ్వరీ, చిన్నారి, కుమారుడు ఉన్నారు. ఒక్కగాను ఒక్క కొడుకు మృతి చెందడంతో తల్లి లక్ష్మి, తండ్రి సత్యం రెడ్డి, భార్య మల్లేశ్వరీ రోధించడం గ్రామస్తులను కలిచి వేసింది.

## శంకరపట్నంలో వాజ్‌పేయి 99వ జయంతి వేడుకలు

శంకరపట్నం, ప్రభాత వార్త:



మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 99వ జయంతి వేడుకలను సోమవారం బిజెపి శంకరపట్నం మండల ప్రధాన కార్యదర్శి దాసరపు నరేందర్ ఆధ్వర్యంలో వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి నాయకులు ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, రాష్ట్ర బిజెపి కౌన్సిల్ మెంబర్ దండు కొమురయ్య, మండల ప్రధాన కార్యదర్శి కొయ్యడ అశోక్, మండల ఉపాధ్యక్షులు కాంతాల రాజిరెడ్డి, ఎస్‌సి మోర్చా శంకరపట్నం మండల అధ్యక్షులు కనకం సాగర్, బిజెపి నాయకులు, ఓదెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కూచిపూడిలో గిన్నిస్ వరల్డ్ రికార్డులో చిన్నారులకు స్థానం..

జమ్మికుంట, ప్రభాత వార్త:



కూచిపుడి కళా వైభవం గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌లో జమ్మికుంటకు చెందిన బాదెల యశస్విని, పోతుగంటి పావణి అనే చిన్నారులు స్థానం సంపాందించుకున్నారు. ఈ మేరకు భారత్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఈనెల 24న రాత్రి హైదరాబాద్ గచ్చిబౌలీ స్టేడియంలో నిర్వహించిన కూచిపుడి కళా వైభవం గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లో స్థానం సంపాదించిన జమ్మికుంట జోస్వీక నాట్య కళా క్షేత్రం నుండి యశస్వీని, పావని, అట్టి కూచిపుడి నృత్యంలో పాల్గొని చక్కగా నృత్యం చేయడం పట్ల నిర్వాహకులు అభినందించి వారిని ప్రశింసించారు.

# ఘనంగా మాజీ ప్రధాని వాజ్‌పేయ్ జయంతి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త





భారతదేశ మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహార్ వాజ్‌పేయ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని రాంనగర్ ఏరియాలో గల అటల్ బిహార్ వాజ్‌పేయ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలోని గర్భిణీ స్త్రీలకు పాలు, పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పీసరి నర్సయ్య, జిల్లా అధికార ప్రతినిధి తిరుమలవాసు, నాయకులు రుద్ర శ్రీనివాస్, చిరుమల్ల ధనుంజయ్, గిన్నెల అశోక్, ఆకుల రంజిత్, బింగి వెంకటేష్, ఓం ప్రకాశ్, రాజేష్, రాజేందర్, ఉదయ్, నగేష్, అశోక్, ఆంజనేయులు, గోపాల్, గణేష్, అశోక్, దురా ప్రసాద్, సాదిగె మహేష్, సాగర్, నవీన్, రాజశేఖర్, సాయి, శ్రీనివాస్, సంతోష్, సాయి, ప్రశాంత్, అజయ్, శివ, తహేర్, చాంద్‌పాషాలు పాల్గొన్నారు.

# ఏసు క్రీస్తు ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**- ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

చందుర్తి, ప్రభాతవార్త.



ఏసు క్రీస్తు ఆశీస్సులు నియోజక వర్గ ప్రజలందరిపై ఉండాలని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా చందుర్తి మండలం మూడపల్లి, మల్యాల గ్రామాల్లో చర్చిల్లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కోసి సంబురాలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసు క్రీస్తు ఆశీస్సులు వేములవాడ నియోజకవర్గ ప్రజలందరికీ ఉండాలని అన్నారు. క్రీస్తు ఆశీస్సులతో వేములవాడ నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగంకుమార్, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, మర్రిగడ్డ సర్పంచ్ నేతికుంట జలపతి, జోగాపూర్ ఎంపిటిసి మ్యాకల గణేష్, పాస్టర్ గోలి నర్సింహా రెడ్డి, ప్రకాష్, నాయకులు బాణాల రవీందర్ రెడ్డి, సంటి దాసు, ధర్మపురి శ్రీనివాస్, ఇందూరి మధు, కనకరాజు, సంటి ప్రసాద్, ఈసారి శ్రీనివాస్ తదితరులున్నారు.

## శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో విశేష పూజలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని అతిపురాతనమైన ఆలయం శ్రీవేంకటేశ్వర ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో అర్చకులు బీర్నంది నరసింహాచారి ఆధ్వర్యంలో విశేష పూజలు చేపట్టారు. ఉదయం శ్రీగోదాదేవి పాశురాలు, విష్ణుసహస్ర పారాయణం నిర్వహించారు. అనంతరం పలు రకాల పండ్లతో స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు అభిషేకాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ నర్సయ్య, ఆండాల్‌గోష్టి బృందం సభ్యులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.



## శ్రీసాయిబాబా ఆలయంలో లక్ష పుష్పార్చన


కోరుట్ల, ప్రభాతవార్త






పట్టణంలోని శ్రీసాయిబాబా ఆలయంలో శ్రీదత్తాత్రేయ పారాయణంలో భాగంగా సోమవారం లక్ష పుష్పార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో పారాయణం, గణపతి పూజ, పుణ్యాహవచనం, అనఘాష్టమీ వ్రతం, దత్తాత్రేయ స్వామికి క్షీరాభిషేకం, దత్తాత్రేయ హోమాలు నిర్వహించారు. ఉదయం 9.30లకు ఆశ్లేష బలి, సాయంత్రం 5గంటలకు మహాన్యాసక మహా లింగార్చన చేపట్టారు. ఈ దత్తాత్రేయ పారాయణంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం అర్చకులు శివపురం వినయ్‌వర్మ మాట్లాడుతూ ఆశ్లేష బలి అంటే సర్పజాతులకు 74రకాల సర్ప జాతులకు పూజ చేసి అన్నబలి ఇవ్వడం విశేషమన్నారు. కుజ దోషాలు, సర్పదోషాలు, సర్ప దోషాలు తొలగిపోవడానికి, వివాహ సమస్యలు, సంతాన సమస్యలు, భార్యభర్తల సమస్యలు, జీవితంలో ఎంత కష్టపడ్డా ఎంతకు ఎదుగుదల లేకపోవడం వంటి సమస్యలు వారు ఈ ఆశ్లేష బలిపూజ చేయడం విశిష్టమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ అనూష, నిర్వాహకులు రజినీకాంత్, రంజిత్, అర్చకులు నారాయణశర్మ, రమేష్‌శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## రైతుబందు తక్షణమే విడుదల చేయాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



యాసంగి వ్యవసాయ పంట పనులు ప్రారంభమైన ప్రస్తుత నేపథ్యంలో తక్షణమే రైతుబందు నిధులను విడుదల చేయాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి అన్నారు. రైతుబందు డబ్బులు అందక అన్నదాతలు పెట్టుబడుల కోసం ప్రైవేట్ వ్యాపారుల వద్ద అప్పుల కోసం వెతుక్కునే పరిస్థితి నెలకొందన్నారు. యాసంగి వ్యవసాయ పంటలు వేసే సమయం ఆసన్నమైనందున రైతులు పంట సాగు చేయడానికి విత్తనాలు, ఎరువులు సిద్ధం చేసుకునేందుకు వాటిని కొనుగోలు చేయాలనికి డబ్బులు అవసరం ఉన్నందున రైతుల పంట అవసరాల నిమిత్తం రైతుబంధు డబ్బుల కోసం రోజుల తరబడి ఎదురుచూస్తున్నారన్నారు. అన్నదాత ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సీయం రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకోవాలన్నారు.

## బీజేపీకి రాజీనామా చేసిన కార్యదర్శి శ్రీనివాస్

కోరుట్ల, ప్రభాతవార్త




పట్టణానికి చెందిన సీనియర్ ఏబీవీపీ, బీజేవైయం, కోరుట్ల బీజేపీ ప్రధాన కార్యదర్శి పోతుగంటి శ్రీనివాస్ భారతీయ జనతా పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు సోమవారం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను గత 28సంవత్సరాలుగా బీజేపీ పార్టీ బలోపేతానికి అహర్నిశలు పని చేశానన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో సీనియర్లకు, తమకు పార్టీకి సరైన గుర్తింపు ఇవ్వడం లేకపోవడంతో తాను బీజేపీ ప్రధాన కార్యదర్శికి, పార్టీ సభ్యత్వానికి, 179బూత్ అధ్యక్షురాలు పోతుగంటి అరుణలు బీజేపీ రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఇకనైనా పార్టీలో పనిచేసే వారికి సరైన గుర్తింపు ఇవ్వాలని, జిల్లా అధిష్టానాన్ని కోరుతున్నామన్నారు.

## 28న ఓదెల మల్లన్న సన్నిధిలో తలనీలాల బహిరంగ వేలం

ఓదెల, ప్రభాత వార్త:

ఈనెల 28న ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి సన్నిధిలో తలనీలాల బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణ అధికారి బి. సదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ మాట్లాడుతూ..... తలనీలాలు పోగుచేసుకోవడానికి లైసెన్స్ కై ఈనెల 28న ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం నిర్వహించబడునని, సంవత్సర కాల పరిమితితో, ధారవత్తు రూ. 80వేలుగా, ధరఖాస్తు ఫాం ధర రూ. 500 గా నిర్ణయించబడిందని తెలిపారు. కావున ఆసక్తి గల వారు పాల్గొనాలని పేర్కొన్నారు.



# యేసుక్రీస్తు అనుగ్రహం అందరికి కలగాలి

## క్రైస్తవులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి శ్రీధర్‌బాబు

రామగిరి-ప్రభాతవార్త





ఏసుక్రీస్తు బోధనలైన శాంతి,ప్రేమ మార్గాలను పాటిస్తూ ప్రశాంతంగా జీవనం సాగించాలని రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు అన్నారు.సోమవారం రామగిరి మండలం నాగేపల్లి లోని చర్చ్‌లో క్రైస్తవుల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్టమస్ వేడుకల్లో ఐటీ,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.యేసు జన్మదినం సందర్భంగా క్రైస్తవులతో కలిసి కేక్ కట్ చేసి రాష్ట్రంలోని క్రైస్తవులందరికి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ ఏసు ప్రభువు దీవెనలతో,క్రైస్తవుల సహకారంతో తనను మంథని ఎమ్మెల్యేగా మరోసారి గెలిపించారని,ఎన్నికల సమయంలో అనేక మంది పాస్టర్లు తనకోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారని అందుకు దన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో సైతం ప్రజా ప్రభుత్వం వచ్చిందని, క్రైస్తవుల సంక్షేమానికి, అభివృద్దికి కట్టుబడి ప్రభు త్వం పని చేస్తుందని, క్రైస్తవుల ప్రార్థన స్థలాల అభివృద్దికి అవసరమైన చర్యలు తీసుకుం టుం దన్నారు.రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ఆ ప్రభువు ఆశిస్సులతో విజయవంతంగా ప్రజలకు సుపరిపాలన అందిస్తుందని అన్నారు.ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకునే శక్తి ఆ ప్రభువు మాకు అందించేలా ప్రార్థించాలని పాస్టర్లను మంత్రి శ్రీధర్‌బాబు కోరారు.రాబోయే ఐదు సంవత్స రాల పాటు నాయకుడిగా కాకుండా సేవకుడిగా ప్రజలకు అందుబాటులో ఉంటూ అందరి సంక్షేమం,అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు.మంథని ప్రాంతంలో సైతం,ఐటీ,ఇతర పరిశ్రమలను ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభించేలా ప్రణాళికా బద్దంగా తన శాయశక్తుల కృషి చేస్తానన్నారు.అనంతరం క్రైస్తవులకు ప్రభుత్వం తరపున అందించే గిఫ్ట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.

## యేసు క్రీస్తు లోక రక్షకుడు

**-ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**

**-ఘనంగా క్రిస్టమస్ వేడుకలు**

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని అన్ని గ్రామాలలో సోమవారం ఘనంగా క్రిస్టమస్ వేడుకలను ఆయా చర్చిలలో నిర్వహించారు. పెగడపల్లి మండల కేంద్రంలోని సిఎస్ఐ, నామాపూర్ చర్చిలలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ క్రిస్టమస్ వేడుకలలో పాల్గొని కేక్ కట్ చేసి, క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ యేసు క్రీస్తు ఈ లోకాన్ని రక్షించేందుకు వచ్చాడని, పాపులను రక్షించుట, క్షమించుట, ప్రేమ ఆయన మాదిరిగా చూయించడన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, క్యాంపనింగ్ జాయింట్ కన్వీనర్ గజ్జెల స్వామి, సర్పంచ్‌లు తాటిపర్తి శోభరాణి, ఇస్లావత్ రవినాయక్, ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి, బండారి శ్రీనివాస్, తడగొండ రాజు, ప్రధాన కార్యదర్శులు చాట్ల విజయభాస్కర్, గోగూరి సతీష్ రెడ్డి, నాయకులు ఓరుగల శ్రీనివాస్, ఆకుల విష్ణు, కడారి తిరుపతి, సింగసాని స్వామి, పూసాల తిరుపతి, చెట్ల కిషన్, బలరాం రెడ్డి, మురళి, తోట మల్లేశం, పురుషోత్తం అనీల్ గౌడ్, అంజయ్య, కొమురయ్య తదితరులు ఉన్నారు.

## కారును ఢీకొన్న లారీ

**బోల్తా పడ్డ కారు, ఇద్దరికి స్వల్ప గాయాలు**

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ పట్టణంలోని రెండవ బైపాస్ రోడ్డులో వెనుక నుంచి కారును లారీ ఢీకొట్టడంతో కారు పల్టీ కొట్టింది. కారులో ప్రయాణిస్తున్న ఇద్దరికీ స్వల్ప గాయాలు అయ్యాయి. వేములవాడ పట్టణ సిఐ కరుణాకర్ తెలిపిన వివరాల ప్రకారం గంగాధర మండలానికి చెందిన దంపతులు వేములవాడ రాజన్న దర్శనానికి వస్తుండగా కారును లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో కారు పల్టీలు కొట్టగా, అందులో ప్రయాణిస్తున్న దంపతులకు స్వల్ప గాయాలు అయ్యాయి. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని సిఐ తెలిపారు.

## క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

బుగ్గారం,ప్రభాతవార్త :



బుగ్గారం మండల కేంద్రంలో సోమవారం రోజున క్రిస్టమస్ వేడుకల్లో ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పాల్గొన్నారు.క్రిస్మస్ పండుగ సందర్భంగా పలు చర్చిలో కేక్‌కట్ చేసి క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మూల సుమలత,తహశీల్దార్ మాజీద్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాపురెడ్డి,ఉపసర్పంచ్ నగునూరి రామకృష్ణ, విద్యా కమిటీ చైర్మన్ మూల శ్రీనివాస్,సిగిరి అంజిత్‌కుమార్,నగునూరి నర్స గౌడ్,తాడేపు లింగన్న,రెంటం శ్రీధర్,కొడిమెల రాజన్న,పెద్దలవేణి శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## శంకరపట్నంలో క్రిస్‌మస్ వేడుకలు

శంకరపట్నం, ప్రభాత వార్త:

శంకరపట్నం మండల కేంద్రంలో ఇమానూల్ ప్రార్ధన మందిరంలో పాస్టర్ సామ్యూల్ బెరక ప్రార్ధన మందిరంలో పాస్టర్ డి. మోజెస్ యేసు కృపా ప్రార్ధన మందిరంలో బి. జాన్, విక్టర్ మందిరాల్లో సోమవారం యేసు క్రీస్తు వేడుకలను క్రైస్తవులను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ వేడుకలకు బిఎస్‌పి రాష్ట్ర అధికార ప్రతినిధి జక్కని సంజయ్ కుమార్ పాల్గొని క్రైస్తవ వేడుకల్లో కేక్ కట్ చేసి క్రిస్‌మస్ వేడుకలను నిర్వహించారు. వేడుకల సందర్భంగా మండల క్రైస్తవులకు క్రిస్‌మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో మేకల కోటిలింగం, దామేర శ్రీనివాస్, తాటిపల్లి సతీష్, పలు గ్రామాల క్రైస్తవులు, మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త



## కొత్తపేట గ్రామంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామంలో క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొని విందు ఏర్పాటు చేసిన జిరెడ్డి మహేంధర్‌రెడ్డి క్రిస్టమస్ సందర్భంగా కొత్తపేట గ్రామంలోని సిఎస్ఐ చర్చిలో పాల్గొని క్రిస్టిమస్ సోదరులకు సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం కేక్‌కట్ చేసి,విందు ఇచ్చిన జిరెడ్డి మహేంధర్‌రెడ్డి.ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ అనంతరావు,క్రిస్టియన్ సోదరులు ఆసాది సాగర్,దుర్గం రవి,రామస్వామి,బక్కయ్య,చంద్రయ్య,శారద లత,క్రిస్టియన్స్ అందరు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ పండుగ వేడుకలు

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో క్రైస్తవులు క్రిస్మస్ పండుగ వేడుకల్ని సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు.సందర్భంగా స్థానిక చర్చిల్లో పాస్టర్ల ఆధ్వర్యంలో క్రైస్తవులు నూతన వస్త్రాలు ధరించి ప్రార్థనలు నిర్వహించారు.ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ క్రిస్మస్ పండుగ వేడుకల్లో పాల్గొని కేక్‌కట్ చేసి పలువురికి సీట్లు పంపిణీ చేశారు.

## ఘనంగా వాజ్‌పేయి జన్మదిన వేడుకలు

ధర్మపురి,ప్రభాతవార్త :



స్థానిక బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో భారత దేశ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జన్మదిన వేడుకల్ని సోమవారం ఘనంగా నిర్వహించారు.సందర్భంగా బిజెపి నాయకులు గోదావరి తీరాన ఉన్న యాచకులకు పండ్లు పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ వాజ్‌పేయి ప్రధానిగా ఉన్నప్పుడు దేశ అభివృద్ధి కోసం ఎనలేని సేవలు చేశారని,తన జీవితాన్ని దేశం కోసం అంకితం చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బెజ్జారపు లవన్,పిల్లి శ్రీనివాస్,బండారు లక్ష్మణ్,గాజు భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అటల్ బిహారీ వాజ్‌పేయ్ జయంతి వేడుకలు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లి బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్వర్గీయ అటల్ బీహారీ వాజయ్ పేయ్ 99వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్ మాట్లాడుతూ వాజ్‌పేయ్ జీవితం ప్రపంచంలోని ప్రజలం దరికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. వాజ్‌పేయ్ చేపట్టిన కార్గిల్ యుద్ధం, నాలుగు లైన్ల జాతీయ రహదారులు, పనికి ఆహార పథకం, వరద నీటి కాలువల నిర్మాణం మొదలగు అంశాలు దేశానికి గొప్ప కీర్తిని సంపాదించి పెట్టాయన్నారు. మోడీ ఆధ్వర్యంలో వాజ్‌పేయ్ కలలు కన్న స్వరాజ్యం ఏర్పడిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధానకార్యదర్శి శ్రీరామ్ శివ, బిజెపి సీనియర్ నాయకులు కృష్ణమాచారి, శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బండారి రమేష్, పోలాస భూమేష్ శ్రీనివాస్, పండిగిరి శ్రీనివాస్, బిజెవైఎం నాయకులు ఆర్మూర్ రంజిత్, కలికోట శ్రీకాంత్, పుల్ల సౌజన్య, రాజ్‌కుమార్, విజయ్, శ్రీనివాస్, మాదస్తు సాయి ప్రసాద్ పాల్గొన్నారు.

# రేషన్ షాపును నెలకు ఒకసారి ఒడ్డెర కాలనీలో నిర్వహించాలి

**-బిజెపి నాయకుడు బండి స్వామి**

మల్లాపూర్ - ప్రభాతవార్త :



నిత్యావసర సరుకులు ప్రజలకు అందించే రేషన్ షాపును నెలకొకసారి మల్లాపూర్ మండల కేంద్రంలోని ఒడ్డెర కాలనీలో నెలకొకసారి నిర్వహించాలని బిజెపి నాయకుడు బండి స్వామి తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మల్లాపూర్ మండల కేంద్రంలోని ఒడ్డెర కాలనీ వాసులు ప్రతి నెల రేషన్ బియ్యం కోసం రెండు కిలో మీటర్ల దూరం నడుచుకుంటూ వెళ్ళి నెత్తి మీద బియ్యాన్ని మోసుకుంటూ దారిలో రెండు, మూడు చోట్ల ఆగి మరి వెళ్ళే పరిస్థితి నెలకొందన్నారు. ఒడ్డెర కాలనీ వాసుల ఆవేదనను ఆర్థం చేసుకుని రేషన్ డీలర్లు, అధికారులు నెలలో ఒక సారి రేషన్ షాపును ఒడ్డెర కాలనీలలో నిర్వహించాలని ఇందుకుగాను సంబంధితాధి కారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## కందుల సదాశివు కుటుంబాన్ని ఆశీర్వదించిన ఎమ్మెల్యే

ఓదెల, ప్రభాత వార్త:




ఓదెల మండలం కనగర్తి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కందుల సదాశివ్ నూతన గృహ ప్రవేశానికి పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణరావు హాజరైన్నారు. ఈ సందర్భంగా కందుల సదాశివ్ కుటుంబాన్ని ఎమ్మెల్యేతో పాటు పలువురు నాయకులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్, కాంగ్రెస్ నాయకులు పిట్టల రవి కుమార్, గోపు నారాయణ రెడ్డి, చొప్పరి రాజయ్య, పుప్పాల శంకరయ్య, కసిరెడ్డి మహేందర్ రెడ్డి, ఉడిగే సదయ్య, జాగిరి కిషోర్, రాజయ్య, రమేష్, కాంగ్రెస్ నాయకులతో పాటు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్‌ల పట్టివేత

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్‌లను మెట్‌పల్లిలో సోమవారం పట్టుకున్నట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు. కోరుట్ల మండలం నాగులపేట మండలం నుండి మెట్‌పల్లికి అక్రమంగా తరలిస్తున్న 2 ఇసుక ట్రాక్టర్లను బస్‌డిపో దగ్గర పట్టుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



## వైభవంగా అయోధ్య అక్షింతల ఎదుర్కోలు శోభయాత్ర

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



అయోధ్య రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి రామజన్మభూమి అయోధ్యలో పూజింపబడిన అక్షింతల ఎదుర్కోలు శోభయాత్ర ప్రారంభమై ఎస్సారెస్పి కోదండ రామాలయం వరకు భారీ ర్యాలీ సోమవారం నిర్వహించారు. కాగా ఇట్టి అక్షింతల వితరణ కార్యక్రమం పట్టణంలో జనవరి 1 నుండి15 వరకు ప్రతి ఇంటికి జరుగుతుందని తెలిపారు. అలాగే జనవరి 22న అయోధ్యలో శ్రీసీతారామ చంద్ర విగ్రహ ప్రతిష్ట మహోత్సవం వైభవంగా జరుగుతుందని తెలిపారు. ఇట్టి ర్యాలీలో భక్తులు భజనలు, నృత్యాలు చేస్తూ అత్యంత ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఇట్టి శోభయాత్రకు హిందూ బంధువులందరూ అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పి జిల్లా ఉపాధ్యక్షుడు పోహర్ తుకారం, విహెచ్‌పి ప్రఖండ కార్యదర్శి మర్రి భాస్కర్, నగర కార్యదర్శి వేములవాడ రాజశేఖర్, గోనె భూమయ్య, ఆర్మూర్ పోచయ్య, మహాజన్ నర్సింలు, మదన్, గుండు ప్రభాకర్, గొల్కొండ నాగరాజు, మామిడాల శివ కళ్యాణ్, బెజ్జారపు మురళి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

నేడు మంగళవారం పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయ రమణా రావు చేతుల మీదుగా పట్టణంలోని స్థానిక వైశ్య భవన్‌లో కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని తహశీల్దార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని తహశీల్దార్ తెలిపారు.

# మెట్‌పల్లి వార్త

## 35వ సారి మాల స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు 35వ సారి అయ్యప్ప స్వామి మాల స్వీకరించారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామి ఆలయంలో సోమవారం గురుస్వామి చక్రవర్తుల పురుషోత్తమాచార్యుల చేతుల మీదుగా మాలను మాజీ ఎమ్మెల్యే స్వీకరించారు. అనంతరం ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇంటి నిర్మాణం కోసం తక్షణ సాయం చేస్తాం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



ఇటీవల ప్రమాదవశాత్తు ఇల్లు కాలిపోయినటువంటి గడ్డం సత్తయ్య కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా త్వరలోనే రూ.5లక్షల ఆర్థిక సాయం ఇంటి నిర్మాణం కోసం అందిస్తామని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు తెలిపారు. సోమవారం మెట్‌పల్లి మండలంలోని రాజేశ్వర్‌రావుపేట గ్రామంలో గడ్డం సత్తయ్య ఇంటిని సందర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ సందర్భంగా జువ్వాడి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండా బాధిత కుటుంబానలు ఆదుకుంటుందని తెలిపారు. బాధిత కుటుంబానికి తనవంతు సాయంగా నిత్యావసర సరుకులు, కొంత మొత్తం నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేంధర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు అంజిరెడ్డి, పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం, నాయకులు నర్సయ్య, కొమొరెడ్డి లింగారెడ్డి, కొంతమ్‌రాజం, తదితరులు పాల్గొన్నారు.

## మడిపల్లిలో వైభవంగా కోతి విగ్రహా ప్రతిష్టాపన..

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో సోమవారం వేద పండితుల వేద మంత్రోచ్ఛరణల మధ్య కోతి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. హనుమాన్ భక్తులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులను చెల్లిస్తున్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# ట్రేడ్ లైసెన్స్‌ల జారీలో నిర్లక్ష్యం

-ఇబ్బందులు పడుతున్న వ్యాపారులు
-ప్రభుత్వ ఆదాయాన్ని అడ్డుకుంటున్న అధికారులు
-కోనరావుపేట అధికారుల తీరు పై ఆగ్రహం

కోనరావుపేట,ప్రభాతవార్త:



ట్రేడ్ లైసెన్స్‌ల జారీలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని అధికారులే అడ్డుకుంటున్నారు. చిరు వ్యాపారులు గ్రామంలో వ్యాపారం చేసుకునేందుకు గ్రామ పంచాయతీ నుంచి అనుమతి పొందేందుకు ప్రయత్నం చేసినప్పటికి, స్థానిక అధికారులు లైసెన్స్ జారీలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. కోనరావుపేట మండల కేంద్రంలో చిరు వ్యాపారి హోటల్ నడిపించేందుకు ట్రేడ్ లైసెన్స్ జారీ చేయాలని పలుమార్లు పంచాయతీ కార్యదర్శి చుట్టూ ప్రదిక్షిణలు చేసినప్పటికి, లైసెన్స్ జారీ చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. గ్రామానికి చెందిన వినయ్ అనే చిరువ్యాపారి హోటల్ నిర్వహించేందుకు లైసెన్స్ కోసం గ్రామ పంచాయతీలో దరఖాస్తు చేసుకున్నాడు. కాగా వ్యాపారికి లైసెన్స్ జారీ చేయవద్దనే రాజకీయ జోక్యం చేసుకోవడంతో లైసెన్స్ జారీ చేయకుండా పంచాయతీ కార్యదర్శి అడ్డుపడుతున్నాడని బాధితుడు ఆరోపిస్తున్నాడు. పలుమార్లు తనకు లైసెన్స్ జారీ చేయాలని వేడుకున్నప్పటికి పట్టించుకోవడం లేదని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఇటీవల తనకు రోడ్డు ప్రమాదం జరిగి ఇంటి వద్దనే ఉన్నప్పటికి కనికరం లేదని, ఉన్నతాధికారులు స్పందించి,వెంటనే లైసెన్స్ జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని బాధితుడు వేడుకుంటున్నాడు. ప్రభుత్వానికి చిరు వ్యాపారులు చెల్లించే పన్ను రాకుండా ఎవంచాయతీ కార్యదర్శి అడ్డుకుంటున్నాడనీ, ఎవరైనా లైసెన్స్‌లు తీసుకోకుండా ఉన్నవారికి అవగాహన కల్పించి, లైసెన్స్ పొందేలా చేయాల్సిన అధికారే, లైసెన్స్ జారీ చేయకుండా అడ్డుపడడం పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# రాజన్న సిరిసిల్ల వార్త

## బాధిత కుటుంబాలను పరామర్శించిన నప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కోనరావుపేట,ప్రభాతవార్త:



కోనరావుపేట మండలం మామిడిపల్లి, కోనరావుపేట గ్రామాల్లో బాధిత కుటుంబాలను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరామర్శించారు. సోమవారం మామిడిపల్లి గ్రామానికి చెందిన తిపిరెడ్డి లక్ష్మారెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. అదేవిధంగా కోనరావుపేట గ్రామానికి చెందిన దండు సంజయ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఆయన వెంట కిసాన్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మనుస్మృతి భావాలను ప్రతిఘటించాలి

- మనుస్మృతి ప్రతుల దహనం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



మనుషుల మధ్య ద్వేషాన్ని నింపిన మనుస్మృతి రాజ్యాంగ రక్షణతోనే మనుస్మృతి భావాలను ప్రతిఘటించాలని కెవిపిఎస్, ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్ నాయకులు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహ ముందు కెవిపిఎస్, ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మనుస్మృతి దహన దివాస్ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమానవీయ మనుస్మృతి గ్రంథ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లెపల్లి అశోక్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ రిమోట్ కంట్రోల్‌తో పని చేస్తున్న కేంద్ర బిజెపి సర్కారు రాజ్యాంగం రద్దుకు చేస్తున్న కుట్రలను తిప్పికొడుతూ మనుషుల మధ్య ద్వేషాన్ని నింపి అనేక కులాలను సృష్టించిన మనుస్మృతి భావాలను ప్రతిఘటించాలని ఆయన పిలుపునిచ్చారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాజ్యాంగ రక్షకులంతా ఏకమై బిజెపి మనువాద విధానాలను ఓడించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు మోదుంపల్లి శ్రావణ్, సీపల్లి రవీందర్, కొమురయ్య, ఆర్నకొండ సాయిరాం, అభిలాష్, రాంచరణ్ తదితరులున్నారు.

## మాజీ ప్రధాని జన్మదిన వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం మల్యాల గ్రామంలో భారత రత్న, భారత దేశ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 99వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్‌పేయి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు లోకోజి సతీష్ మాట్లాడుతూ అధికారం కంటే ఆదర్శాలు గొప్పవని నిరూపించిన త్యాగశీలి వాజ్‌పేయి అని అన్నారు. అద్వానీ అణుబాంబులు చూపించే దిశాలి అని, కొత్త యుద్ధనీతిని ప్రపంచానికి చాటిన మహా నాయకుడు అటల్ జీ అని, ఎంతో మంది భారతీయ యువకులకు స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. అజాత శత్రువు అటల్ బిహారీ వాజ్‌పేయి ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బొడ్డు కృష్ణ, పొంచెల్లి అంజయ్య, మారుపాక శేఖర్, జాల గంగాధర్, గొల్లపల్లి సాయి కృష్ణ, తోట శంకర్, ముత్యాల రవీందర్, గోగుల కొండ శివ, కొట్టే లక్ష్మీరాజ్యం, వంశీ, అజయ్, గౌతం, ఋషి, ప్రిన్స్ తదితరులున్నారు.

# అటల్ బిహార్ వాజ్‌పేయి 99వ జన్మదిన వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి మండల కేంద్రంలో సోమవారం బిజెపి పట్టణ, మండల శాఖ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని అటల్ బిహార్ వాజ్‌పేయి 99వ జన్మదిన వేడుకలను జిల్లాకార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అటల్ బిహార్ వాజ్‌పేయి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ పేద ప్రజలకు, దేశ వ్యాప్తంగా గ్రామీణ సడక్ యోజన కింద రోడ్లు, దేశ రక్షణకు అను పరీక్షలు చేయించి, ప్రపంచ దేశాలకు భారత దేశం సత్తా చాటిన మహనీయుడు, కార్గిల్ యుద్ధంతో పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పిన సాహసి అంటూ వాజ్‌పేయి పని తనాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రావుల రాజేందర్, అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్, బిజెపి నాయకులు తంగెడ రాజేశ్వర్ రావు, పోల్సాని సంపత్ రావు, మండల అధ్యక్షులు మేకల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కావేటి రాజగోపాల్, పార్లమెంట్ విస్తారక్ సురేష్, ఎర్రోళ్ల శ్రీకాంత్, గుడ్ల సతీష్, కుక్క వంశీ, ముంజ రాజేంద్ర ప్రసాద్, పిట్ట వినయ్, కుమారస్వామి, మధూకర్, శివన్న, రాజేందర్ తదితరులున్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి

ముస్తాబాద్, ప్రభాతవార్త.

మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా ముస్తాబాద్ మండల కేంద్రంలోని స్థానిక వివేక నందా విగ్రహం వద్ద మండల బిజెపి నాయకులు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్‌పేయి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రధాన మంత్రిగా వాజ్‌పేయి చేసిన సేవలను, ఆయన తీసుకొచ్చిన సంస్కరణలను కొనియాడారు. రెండు సీట్లు ఉన్న బిజెపి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత వాజ్‌పేయిదని అన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయి అందించిన స్ఫూర్తితో ఆయన జాతీయ సుపరిపాలన ఆశయాలను ముందుకు సాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.



## కెటిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కెటిఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

మొదటి పేజి తురువాయి..

- క్రైస్తవ ప్రార్ధనా మందిరాల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటాం
- అన్ని వర్గాల క్రైస్థవులకు ప్రభుత్వ కానుకలు అందిస్తాం - రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు



**మంథని - ప్రభాతవార్త:** క్రైస్తవ మత బోధనలైన ప్రేమ శాంతి మార్గాలను పాటిస్తూ అందరు ప్రశాంతంగా జీవనం సాగించాలని అదేవిధంగా క్రైస్తవ ప్రార్థనా మందిరాల అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం అందించే కానుకలు అన్ని వర్గాల క్రైస్తవులకు అందేవిధంగా చూస్తామని రాష్ట్ర ఐజీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. సోమవారం క్రిస్ మస్ పర్వదినాన్ని పరస్కరించుకుని పట్టణంలోని బేతేలు గాస్పిల్ చర్చిలో ఆయన క్రిస్‌మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్బంగా కేక్‌కట్ చేసి పేద క్రిస్టియన్లకు ప్రభుత్వం అందించే కానుకలను అందించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ యేసు ప్రభువు దీవెనలతో క్రైస్తవలు సహాకారంతో తనను మంథని ఎమ్మెల్యేగా 5వ సారి ప్రజలు ఎన్నుకున్నారని ఎన్నికల సమయంలో అనేక మంది పాస్టర్లు తన గెలుపు కోసం ప్రార్థనలు చేశారన్నారు. అదేవిధంగా రాష్టంలో సైతం ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. క్రైస్తవుల సంక్షేమానికి అభివృద్ధికి కట్టుబడి ప్రజాప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గతంలో ప్రభుత్వ కానుకలను కేవలం కొద్ది మంది క్రైస్థవులకే దక్కేవని కాని నేడు కా ంగ్రెస్ పాలనలో పేద క్రైస్థవులందరికి ప్రభుత్వ కానుకలు అందుతాయన్నారు. నూతన ప్రభుత్వం ప్రభువు ఆశీస్సులతో ప్రజలకు సుపరిపాలన అందిస్తుందన్నారు. రాబోయే 5 సంవత్సరాలు మంథని ప్రజలకు నాయకునిగా కాకుండా సేవకునిగా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సంక్షేమం అభివృద్ధి కోసం నిరంతరం కృషిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బేతేలు చర్చి ఫాస్టర్లు ఎలిషా, డేవిడ్, డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్, మంథని కౌన్సిలర్ పెండ్రు రమ సురేష్‌రెడ్డి, మండల పార్టీ అద్యక్షుడు అయిలి ప్రసాద్, మాజీ సర్పంచ్ ఒడ్నాల శ్రీనివాస్, ఎంపిపి కొండ శంకర్, సింగిల్‌విండోచైర్మన్ కొత్త శ్రీనివాస్, కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్,, కాంగ్రెస్ నాయకులు పర్శవేన మోహన్, పేరవేన లింగయ్యయాదవ్, మంథని సత్యం, పోలు శివ, మద్దెల రాజయ్య, కుడుదుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మవ్లిన్నోంగ్ గ్రామాన్ని సందర్శించిన మోహినికుంట గ్రామ బృందం

**ముస్తాబాద్, ప్రభాతవార్త:** ఆసియాలోనే అత్యంత పరిశుభ్రమైన గ్రామం మేఘాలయ రాష్ట్రంలోని తూర్పు ఖాసీ జిల్లాలో గల మవ్లిన్నోంగ్‌ను రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల మోహినికుంట గ్రామం నుంచి మాజీ రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు ఆధ్వర్యంలో ఓ బృందం సందర్శించింది. ఈ సందర్భంగా అక్కడి విశేషాలను వారు తెలియజేస్తూ మవ్లిన్నోంగ్ గ్రామం ఇండో-బంగ్లా సరిహద్దుకు సమీపంలో షిల్లాంగ్ నుంచి 90 కిలోమీటర్ల దూరంలో ఉందని తెలిపారు. ఈ గ్రామంలో ప్రధానంగా ఖాసీ తెగ ప్రజలు నివసిస్తున్నారని, ఈ గ్రామంలో 100శాతం అక్షరాసత్య ఉందని, ఇక్కడ గ్రామం వారే ప్లాస్టిక్ కవర్లను, ధూమపానాన్ని నిషేధించారని తెలిపారు. అంతేగాకుండా గ్రామంలో పిల్లలు వారి తల్లి పేరు ఇంటిపేరుగా వారసత్వం స్వీకరించడం ఒక ప్రత్యేకతగా తెలిపారు. సందర్శించిన వారిలో పోతుగల్ ప్యాక్స్ వైస్ చైర్మన్ మేరుగు రాజేశం గౌడ్, గ్రామ పెద్దలు గోవర్ధన్ రావు, కడమంచచి కనకయ్య, నారాయణయనోజు సతీష్, రాజాం, రాజేశం, జంపల్లి దేవయ్య, పానాటి శ్రీనివాస్, రాజం భూమరాజు, బండారి రాజు ఉన్నారు.




# అవినీతి రహిత పాలనకు అవకాశమివ్వండి



- గడియారం గుర్తుకు ఓటేసి ఐఎన్‌టియుసిని గెలిపించండి
- సింగరేణి ఎన్నికల ప్రచారంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

**గోదావరిఖని/యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం ఐఎన్‌టియుసి తరుపున సింగరేణి ఎన్నికల ప్రచారంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పాల్గొన్నారు. సోమవారం సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 11వ గనితోపాటు ఆర్జీ 2 వర్క్‌షాప్, వకీలుపల్లి గని, ఓసిపి 3లలో ఎమ్మెల్యే ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సింగరేణి కార్మికుల సొంతింటి కలను సాకారం చేస్తామని అన్నారు. ప్రతి కార్మికుడికి 250 గజాల స్థలం, 20లక్షల వడ్డీ లేని రుణం, పారదర్శకంగా డిపెండెంట్ ఉద్యోగాలు, మారు పేర్ల సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. రామగుండాన్ని సమస్యల గుండంగా మార్చారని, దేశానికి వెలుగునిచ్చే కార్మికుల జీవితాలను చీకటిమయం చేశారని అన్నారు. భారత దేశంలో సైనికుడికి ఇచ్చే గౌరవం సింగరేణిలో కార్మికులకు ఇవ్వాలని అన్నారు. ఎమ్మెల్యేగా తాను ఐటి మంత్రి శ్రీధర్‌బాబు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యవేక్షణలో కార్మికుల గౌరవానికి భంగంకలగకుండా సింగరేణిని కాపాడుకుంటామని అన్నారు. సింగరేణి సంస్థ ప్రైవేటీకరణను అడ్డుకుంటామని, కొత్త ఉద్యోగాలు కల్పిస్తామని తెలిపారు. కార్మికులకు పైసా ఖర్చు లేకుండా కార్పొరేట్ స్థాయిలో వైద్యాన్ని అందిస్తామని, 8 నెలల్లో గోదావరిఖని ఏరియా ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా నిర్మిస్తామని తెలిపారు. పైరవీలకు తావు లేకుండా నేరుగా తనను కలిసేందుకు ఈ నెల 28వ తేదీ నుంచి ప్రజా దర్బార్ రోజు ఉదయం 8గంటల నుంచి 9 గంటల వరకు ఉంటుందని, సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పాలన కొనసాగుతుందని అన్నారు. ఐఎన్‌టియుసిని గెలిపించాలని, ఎల్లవేళలా సింగరేణి కార్మికులకు అండగా ఉంటానని, బ్యాలెట్ పేపర్‌లోని నాలుగో నెంబర్ మీద ఉన్న గడియారం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం ఓసిపి 3 బేస్ వర్క్‌షాప్ నుంచి 200 మంది ఐఎన్‌టియుసిలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో యూనియన్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు కొత్త సత్యనారాయణ రెడ్డి, అక్రముద్దీన్, కార్పొరేటర్ బదావత్ శంకర్ నాయక్, మహంకాళి స్వామి, మారెల్లి రాజిరెడ్డి, సొప్పదండి దుర్గాప్రసాద్, అక్బర్ అలీ, గుండేటి రాజేష్, ఎట్టం క్రిష్ణ, కొక్కిరాల శ్రీనివాస్, మార్కండేయ, ఆకుల రాజిరెడ్డి, గజ్జి ఓదెలు, పైడిపల్లి ప్రభాకర్, గుండేటి ప్రభాకర్, మోతుకు అవినాష్, ఎండి.గఫూర్ తదితరులున్నారు.

# రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో పథకాలు సాధించిన మెట్‌పల్లి కరాటే విద్యార్థులు

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :** ఈనెల 24న జగిత్యాలలోని విరూపాక్ష గార్డెన్స్‌లో ఒకినావా మార్షల్ ఆర్ట్స్ ఆకాడమీ చీఫ్ ఆర్గనైజర్ ఎం.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 4వ రాష్ట్ర స్థాయి ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ పోటీలలో మెట్‌పల్లి మండల కేంద్రానికి చెందిన జెకె.ఏ ఇండియా షోటోకాన్ కరాటే అసోసియేషన్ నుండి 24 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో మెట్‌పల్లికి చెందిన ఆరుగురు కరాటే విద్యార్థులు కటాస్ విభాగం ప్రథమ స్థానంలో టి.విఘ్నేష్ బంగారు పథకం, ద్వితీయ స్థానంలో జి.నిత్యశ్రీ, పి.హనీష్‌లు వెండి పతకాలు, తృతీయ స్థానంలో ఎండి.రమీజ్,అమ్మ,శశాంక్‌లు కాంసప్య పథకాలు సాధించారు. వివిధ జిల్లాల నుండి 600 మంది కరాటే విద్యార్థులు ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్నారాని జిల్లా ప్రధాన శిక్షకులు మాస్టర్ ప్రవీన్‌కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ నాయకులు ఓరుగంటి వెంకట రమణరావు, టోర్నమెంట్ చీఫ్ అడ్వైజర్ లింగయ్య, టోర్నమెంట్ ఛీఫ్ అర్గనైజర్ ఎం.శ్రీనివాస్, జిల్లా ప్రధాన శిక్షకులు మాస్టర్ ప్రవీణ్, మండల ప్రధాన శిక్షకులు మాస్టర్ వంశీనాయుడు, కరాటే మాస్టర్ నవీన్, విశ్వతేజ, కరాటే విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




# యుపి సర్కార్ ప్రతిపాదన హర్షనీయం

- ఆల్ సీనియర్ సిటిజెన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్‌కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల డిసె వృద్ధాప్యంలో బిడ్డల నిరాదరణకు గురవుతున్న తల్లిదండ్రులకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఊరట కల్పించే ప్రతిపాదన చేయడం పట్ల తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా కేక్‌కట్ చేసి క్రిస్టియన్ సీనియర్ సిటిజెన్స్ సోదర, సోదరీమణులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరి అశోక్‌కుమార్ యూపి ప్రభుత్వ ప్రతిపాదనపై విలేకరులతో మాట్లాడారు. పిల్లల వ్యవహార శైలి నచ్చకపోతే వారిని గెంటివేసే అధికారం వృద్ధులైన తల్లిదండ్రులకు కల్పించే ప్రతిపాదనను స్వాగతించారు.తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కొద్ది రోజుల్లోనే ప్రజల ఆదరణను చూరగొంటున్న తరుణంలో సీనియర్ సిటిజెన్స్ కోసం వయోధికుల రక్షణ చట్టంలో ప్రయోజనకర సవరణలు చేస్తారని తమ అసోసియేషన్ తమ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహారావు ఆధ్వర్యంలో ఆశిస్తున్నట్లు తెలిపారు.జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెలుముల ప్రకాష్,ఉపాధ్యాక్షులు బొల్లం విజయ్, పిసి హన్మంత్‌రెడ్డి,ఎండి యాకూబ్,సంయుక్త కార్యదర్శి బొబ్బాటి కరుణ, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,మోట్‌పల్లి అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి, రాయికల్ అధ్యక్షుడు సాయన్న,జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్, పట్టణ అధ్యక్షుడు సతీష్‌రాజు, కార్యదర్శి కిషన్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా జరిగిన ధ్వజస్థంభ మహోత్సవం





**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :** కాల్వశ్రీరాంపూర్ మండలం,గంగారం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ గరుడ ఆంజనేయస్వామి దేవాలయములో నవగ్రహ,నాగదేవత,ధ్వజ స్తంభ శిఖర ప్రతిష్టాపన మహోత్సవ అంగరంగ వైభవంగా సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విజయరమణారావు మాట్లాడుతూ పెద్దపల్లి శాసనసభ్యులుగా గెలిచిన తరువాత మొదటి సారి గంగారం గ్రామానికి శ్రీ గరుడ ఆంజనేయస్వామి దేవాలయ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి వచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది అని గంగారం గ్రామ,పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలందరూ ఆయురా రోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని,రైతులు పాడిపంటలతో వర్ధిల్లాలని ఆ ఆంజనేయస్వామి వారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్,ఎండి మునీర్, గజవేణి సదయ్య, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# కొండపల్కలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**మానకొండూర్, ప్రభాతవార్త :** మండలంలోని వివిధ గ్రామాలలో క్రిస్మస్ వేడుకలను క్రైస్తవ సోదరులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. మండల పరిధిలోని కొండపల్కల గ్రామంలోని ప్రార్థన మందిరంలో క్రిస్మస్ వేడుకలను పాస్టర్ జయరాజ్‌భాగ్య ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం నిరుపేద క్రైస్తవ సోదరులకు దుస్తులను పంపిణీ చేపట్టి విందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ నియోజకవర్గం పాస్టర్ అసోసియేషన్ అసిస్టెంట్ పాస్టర్ శ్రీనివాస్, ఎస్తేరు, సంఘ పెద్దలు దావీదు, యోనా, ముఖ్య అతిథులు డాక్టర్ మొగిలయ్య శైలజ పాల్గొన్నారు.



## క్రిష్టమస్ వేడుకల్లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ రూరల్ మండలం ఇరుకుల్ల గ్రామములో క్రిష్టమస్ వేడుకల్లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, దురుషేడ్ ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్ రావు, మండల కో ఆప్షన్ మెంబర్ ఎండి.సర్వర్, జువాడి రాజేశ్వరరావు, పాస్టర్ లక్ష్మణ్, ఏసు, చేగుర్ధి ఎంపీటీసీ స్వరూప, మోహన్, బిఆర్ఎస్ నాయకులు కోరుకంటి వేణుమాధవ్ రావు, బుర్ర రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో కోరుట్ల విద్యార్థులకు 30 పతకాలు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:** 4వ రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో ఒకినావా స్కూల్ ఆఫ్ కరాటే స్పోర్ట్స్ అసోసియేషన్ విద్యార్థులు 30పతకాలు సాధించారు. ఈ నెల 24న జగిత్యాలలో 4వల తెలంగాణ స్టేట్ లేవల్ ఓపెన్ కరాటే చాంఫియన్ షిప్ -2023, ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ జగిత్యాల ఆధ్వర్యంలో రాష్ట్ర కరాటే పోటీల్లో కోరుట్లకు చెందిన ఒకినావా స్కూల్ ఆఫ్ కరాటే స్పోర్ట్స్ అసోసియేషన్ విద్యార్థులు కటా, కుమ్మితే విభాగంలో పాటీ పడి ప్రతిభ కనబర్చారు. వరుణ్ 2బంగారు. శంకర్ 1బంగారు, కాంస్య, మధురిమ 1బంగారు, కాంస్య, మహావీర్ 1బంగారు, కాంస్య, అఫాల్లాఖాన్ 1బంగారు, మాజాలి 2వెండ, చైత్ర 1వెండి, వర్థిక 1వెండి, భన్సిదర్ 1వెండి, కాంస్య, హాసిని 1 వెండి, కాంస్య, షణ్ముఖ్‌తేజ్ 1 వెండి, కాంస్య, చరణ్ 1వెండి, దుర్గారోహిత్ 1 కాంస్య, వెండి, రక్షిత 1కాంస్య, రుషికేష్ 2కాంస్య, రిత్విక్ 1కా ంస్య, మనోగ్న 1క్యాంస, అభి 1కాంస్య పతకాలతో మొత్తం 6బంగారు, 9వెండి, 15కా ంస్య పతకాలు సాధించగా, టోర ్నమెంట్ ఆర్గనైజర్ మారంపల్లి



శ్రీనివాస్, జిల్లా చైర్మెన్ ఒరుగంటి వెంకటరమణరావు చేతుల మీదుగా అందుకున్నారు. పతకాలు సాధించిన విద్యార్థులను తెలంగాణ చీఫ్ వసంత్‌కుమార్, కోచ్ అల్లె రమేష్ అభినందించారు.

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపలి



**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూర్ నియోజకవర్గం క్రైస్తవ సోదరులకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ క్రిస్మస్ శుభాకాంక్షలు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ ఆదేవుడి ఆశీస్సులతో క్రైస్తవ సోదరులు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. క్రిస్మస్ పండుగ వేడుకలను క్రైస్తవ సోదరులు సంతోషాలతో జరుపుకోవాలని ఎమ్మెల్యే అన్నారు.



## వివేకానంద అధ్యాపకుడి పుస్తకావిష్కరణ

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాలలో హిందీ విభాగ అధిపతి హిందీ అధ్యాపకుడు డాక్టర్ ఎండి.అలీఖాన్ రూపొందించిన దిన్కర్ కే.కావ్య్ మే రాష్ట్రీయ్ చేతన(దినకర్ యొక్క కావ్యంలలో జాతీయతా భావం) అనే పుస్తకాన్ని కళాశాల కరస్పాండెంట్ వి.ఆగం రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్.శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పుస్తక పఠనం ద్వారా విద్యార్థులలో జాతీయతా భావాన్ని పెంపొందించవచ్చని అన్నారు. అనంతరం హిందీ అధ్యాపకుడు డాక్టర్ ఎండీ.అలీ ఖాన్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్.శ్రీనివాస్, ఏసీఓ, బి.సంపత్ కుమార్, డాక్టర్ ఆర్.గోపికృష్ణ, ఎఓబి శ్రావణ్ కుమార్, బి.రామేశ్వర్‌రావు, అధ్యాపక బృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజకీయాలలో నైతిక విలువలను పాటించిన అటల్ బీహారి వాజ్పేయి



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్‌లోని తెలంగాణ చౌక్‌లో బీజేపీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో అటల్ బీహారి వాజ్పేయి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా బీజేపీ సీనియర్ నాయకులు పోల్సాని సుగుణాకర్ రావు పాల్గొని కేక్ కట్ చేసి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుగుణాకర్ రావు మాట్లాడుతూ.. అటల్ బిహారీ వాజ్పేయి భారతదేశ ప్రధానిగా ఉన్నప్పుడు దేశంలో మౌలిక సదుపాయానికి శ్రీకారం చుట్టారని ప్రజాసంక్షేమం దేశ అభివృద్ధి, సుపరిపాలన అందించిన మహానీయులని తెలిపారు. ప్రోక్రస్ అణుపరీక్షలు జరిపి ప్రపంచ దేశాలకు భారత దేశ శక్తి సామర్థ్యాన్ని తెలిపిన వ్యక్తి అటల్ బిహారీ వాజ్పేయి అన్నారు. కార్గిల్ యుద్ధ సమయంలో పాకిస్తాన్ దేశ కుట్రలు, కుతంత్రాలను తిప్పి కొట్టి దేశ ప్రతిష్టను పెంచిన మహనీయుడు అటల్ బీహారి వాజ్పేయి అని అన్నారు. ఒక్క సీటు కొరకు పదవి త్యాగం చేసిన అటల్ బిహారీ వాజ్పేయి గొప్ప వ్యక్తి అని, అతని నైతికత సేవా దృక్పధం దేశభక్తి భావితరాల వారికి ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదేలు, దుర్గం మారుతి, తాడూరి బ్రహ్మం, మిర్యల్కార్ ఆనంద్, గుడిపాటి జితేందర్ రెడ్డి, గంప జగన్, తిరుపతి, సంజిత్ సింగ్, బాసం కుమార్, శ్రావణ్, భగవాన్ బొంగోని శ్రీనివాస్ గౌడ్, కుమార్, నరహరి, లక్ష్మారెడ్డి, 100 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నాగారపు శ్రీనివాస్ నియామకం



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** తెలంగాణ బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నాగారపు శ్రీనివాస్ నియమితులయ్యారు. సోమవారం కరీంనగర్ తిరుమల నగర్‌లో ఉమ్మడి జిల్లా బీసీ ఉద్యోగుల సంఘ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మర్రి శ్రీనివాస్ యాదవ్ హాజరై నాగారపు శ్రీనివాస్‌ని రాష్ట్ర కార్యదర్శిగా నియామిస్తు నియామక పత్రాలు అందజేశారు. బీసీ ఉద్యోగు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా తనను నియమించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్ర శేఖర్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మర్రి శ్రీనివాస్ యాదవ్, తోటి ఉద్యోగ సంఘ నాయకులకు నాగారపు శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు. సంఘ ప్రతిష్టను ఇనుమడిపంజేసేందుకు శాయ శక్తుల పనిచేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.

## కుల మతాలకు అతీతం క్రిస్మస్ పండుగ

**- ఈ పండుగ ప్రతి ఇంట్లో సంతోషాలు నింపాలి - క్రిస్మస్ వేడుకల్లో చల్మెడ**

**వేములవాడ, ప్రభాతవార్త:** కుల మతాలకు అతీతం క్రిస్మస్ పండుగ అని, ఈ పండుగ ప్రతి ఇంటోల సంతోషాలు నింపి, ప్రతి కుటుంబం చల్లగా ఉండాలని బిఆర్ఎస్ నాయకులు చల్మెడ లక్ష్మి నర్సింహ రావు అన్నారు. సోమవారం వేములవాడ పట్టణంలోని శ్రీ మంజూనాథ పంక్షన్ హాల్‌లో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు సువర్ణ మల్లేశం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో చల్మెడ లక్ష్మీనర్సింహ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ క్రిస్మస్ పండుగను ప్రతీ ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని, ఆయేసు ప్రభు అందరికీ ఆయురారోగ్యాలు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. అలాగే వేములవాడ మల్లారం రోడ్డు వద్ద ఉన్న సియోను ప్రార్థన మందిరంలో క్రిస్మస్ వేడుకలకు హాజరై క్రిస్టియన్ సోదర సోదరీమణులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ




వేడుకల్లో పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, కౌన్సెలర్లు యాచమనేని శ్రీనివాస రావు, నిమ్మశెట్టి విజయ్, ఇప్పపుల అజయ్, నాయకులు సలీం, టైలర్ శ్రీనివాస్, మధు, పాస్టర్లు జాన్, రాజు తదితరులున్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన జివిఆర్

**మానకొండూర్, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పచ్చునూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు నీలం అశోక్, నెలవేని మదనమ్మ, మానకొండూర్‌లో గొల్ల మల్లయ్య ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందగా, సోమవారం బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు మృతుల కుటుంబాలను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, సర్పంచ్ రోడ్డ పృథ్వీరాజ్, పిట్టల మధు, శ్యామ్‌సోన్, ఉపసర్పంచ్ వేణుగోపాల్, గ్రామశాఖ అధ్యక్షుడు రామంచ ప్రవీణ్, దండబోయిన శేఖర్, పిండి సందీప్, పిట్టల శ్రీనివాస్, రవి, శశి, నారాయణ, శ్రీధర్, శ్రావణ్, తిరుపతి, సతీష్, రాజేందర్‌రెడ్డి, కొట్టె రఘు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నేత



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామిని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోండి సతీష్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేలుగా ఎన్నికైన సందర్భంగా ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాలం మధు, సంకె రాంమూర్తి, బొడ్డుపల్లి సంపత్ తదితరులున్నారు.

# మానవాళికి ప్రేమను, కరుణను పంచిన మహనీయుడు యేసుక్రీస్తు

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

**నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు**





సృష్టిలో.. మానవాళికి ప్రేమ, కరుణ, పంచిన మహనీయుడు యేసుక్రీస్తు పుట్టిన ఈ రోజు పవిత్ర క్రిస్టమస్ పండుగగా జరుపుకోవడం మనందరి అదృష్టమని, హుజురాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు అన్నారు. సోమవారం క్రిస్టమస్ పర్వ దినం సందర్బంగా ప్రణవ్‌బాబు హుజురాబాద్, చెల్పూర్ చర్చిలతో పాటు జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి, హన్మండ్లపల్లి, జమ్మి కుంట, ధర్మారం చర్చిలలో ప్రణవ్‌బాబు క్రిస్టమస్ సందర్బంగా కేకులు కట్‌చేసి ప్రత్యేక ప్రార్దనలు చేసారు. క్రైస్తవ సోదరులు రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర అభివృద్దికోసం అనేక విధాలుగా సేవలం దిస్తున్నారని, క్రైస్తవ సోద రులకు కాంగ్రెస్ ఎప్పుడు అండగా ఉంటుందని, ఈ సందర్బంగా భరోసా ఇచ్చారు. రానున్న కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం క్రైస్తవ సోదరుల కోసం, ప్రత్యేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి అమలు చేస్తుందన్నారు. చెల్పూర్ చర్చి గడిచిన 20సంవత్సరాల కాలంలో 2-3 జిల్లాలకు ప్రధాన కేంద్ర బిందువు కావడం ప్రపంచ శాంతి కోసం మానవాళి మనుగడ కోసం, నిత్యం ప్రత్యేక ప్రార్ధనలు జరపడం అభినందనీయమన్నారు. క్రిస్మస్ పండుగ అంటే నాకు చాలా ఇష్టమని, కుటుంబంలోని పెద్దలతో పాటు చిన్న పిల్లలు ఎంతో సంతోషంగా ఈ పండుగ జరుపుకోవడం, సంతోషకరమని ప్రణవ్‌బాబు అన్నారు. ఫాస్టర్లు జకేరియా, ఆనంద్, జాషువాలు ప్రణవ్‌బాబును ఆశ్వీరించారు. నియోజకవర్గంలోని పట్టణాలు, మండల కేంద్రాలతో పాటు గ్రామాలలో క్రైస్తవ సోదరులు క్రిస్మస్ పర్వదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పొలంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, సమ్మెట సంపత్‌కుమార్, సిలివేరి దయాసాగర్, గన్ను అశోక్, అరవింద రాధ, సమీనా, సురేందర్, తరుణ్‌రావు, పొనగంటి మల్లయ్య, కసుబోజుల వెంకన్న, సుంకరి రమేష్, సలీం పాషా, న్యాయవాది మొలుగూరి సదయ్య, పర్వేజ్, ఇమ్రాన్, సజ్జు, చిన్నింటి నాగేంద్ర, ఎగ్గని శ్రీనివాస్‌లతో పాటు వందలాది మహిళలు పాల్గొన్నారు.

## గనులు, డిపార్ట్‌మెంట్‌లపై ఎఐటియుసి ఎన్నికల ప్రచారం

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికల సందర్భంగా సోమవారం సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 11వ ఇంక్లయిన్, సిఎస్‌పి వన్, సివిల్ డిపార్ట్‌మెంట్, ఏరియా ఆసుపత్రి, జిఎం ఆఫీసులలో ఎఐటియుసి ఆర్జీ 1 ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రచారంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ఉప ప్రధాన కార్యదర్శి మిడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషంలు పాల్గొని ప్రసంగించారు. ఈ నెల 27న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో నక్షత్రం గుర్తుపై ఓటు వేసి ఎఐటియుసిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రంగు శ్రీనివాస్, మాదన మహేష్, ఎస్.వెంకట్ రెడ్డి, మెరుగు రాజయ్య, బండి మల్లేష్, గుర్రం ప్రభుదాస్, ఏలేశ్వరం సత్యనారాయణ, నాయిని శంకర్, బుర్ర భాస్కర్, చెప్యాల భాస్కర్, గొడిశెల నరేష్, సిద్దమల్ల రాజు, కె.శ్రీనివాస రావు తదితరులున్నారు.

## ప్రలోభాలకు, బూటకపు వాగ్దానాలకు మోసకపోకండి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.




ప్రలోభాలకు, బూటకపు వాగ్ధానాలకు, హామీలకు మోసపోవద్దని విప్లవ కార్మిక సంఘాల నాయకులు సింగరేణి కార్మికులకు విజ్ఞప్తి చేశారు. సింగరేణి ఓసిపి 1 సిఎస్‌పిలో విప్లవ కార్మిక సంఘాల గేట్ మీటింగ్ సోమవారం జరిగింది. ఈ సందర్భంగా విప్లవ కార్మిక సంఘాల నాయకులు ఐ.కృష్ణ, జి.రాములు, రాజేందర్ మాట్లాడారు. ఈ నెల 27వ తేదీన జరిగే సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో పైరవీవాద, సంస్కరణ వాద, బూర్జివ రివిజనిస్ట్, మతోన్మాద సంఘాలను ఓడించాలని, విప్లవ చరిత్ర కలిగిన విప్లవ కార్మిక సంఘాలను బలపరిచి సింగరేణిలో ప్రశ్నించే తత్వాని ఆదరించాలని, విప్లవ కార్మిక సంఘాలు బలపరుస్తున్న చక్రంలో సుత్తి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బి.అశోక్, మాతంగి రాయమల్లు, ఈ.నరేష్, ఎస్.మల్లేష్, బొట్టు రవి, జనగామ రాజయ్య, శంకర్ తదితరులున్నారు.

# ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం ఐఎన్‌టియుసికే మద్ధతు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఐఎన్‌టియుసికే మద్ధతు ఇవ్వడం జరుగుతుందని కేంద్ర కమిటీ సభ్యులు శ్రీనివాస్, బత్తుల శంకర్, బొక్కల శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ఓసిపి 1 బేస్ వర్క్‌షాప్‌లో ఐఎన్‌టియుసి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతోపాటు ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి జనక్ ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల నాయకులు ఇరుగురాళ్ల శ్రీనివాస్, బొక్కల శ్రీనివాస్, బత్తుల శంకర్‌లు శ్రీధర్‌బాబుకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం ఐఎన్‌టియుసికి పూర్తి స్థాయిలో మద్ధతు ఇస్తుందని వారు శ్రీధర్‌బాబుకు తెలిపారు. ఈ ఎన్నికల్లో ఐఎన్‌టియుసి ఘన విజయం సాధిస్తుందని చెప్పారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ సింగరేణి కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఐఎన్‌టియుసి ఆర్జీ 3 ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, ఐఎన్‌టియుసి నాయకుడు శ్రీనివాస రావు, గట్టయ్య, పివి గౌడ్, పిన్నింటి రాంరెడ్డి, కమాన్‌పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు, శివ, శంకరయ్య, మాతంగి సదానందం, ఇరుగురాళ్ల కుమార్‌తోపాటు కాంగ్రెస్ నాయకులు, ఐఎన్‌టియుసి నాయకులు పాల్గొన్నారు.






## వాసవి మాతకు లక్ష పసుపు కుంకుమలతో ప్రత్యేక పూజలు...

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని శ్రీ వాసవి కన్యాక పరమేశ్వరి దేవాలయంలో సోమవారం మున్సిపల్ చైర్మన్ గందె రాధిక ఆధ్వర్యంలో వాసవి మాతకు లక్ష పసుపు కొమ్ములతో ప్రత్యేక కుంకుమార్చన కార్య క్రమాలను మహిళ వాసవి మాత భక్తులు అత్యంత భక్తిశ్రద్దలతో కన్నుల పండుగగా నిర్వహించారు. ఆలయ పూజరులు అమ్మవారికి ప్రత్యేక



అభిషేకాలు, అర్చనలు, పూజలు నిర్వహించగా, ప్రతి ఒక్క మహిళ 516 పసుపు కొమ్ములు తీసుకువచ్చి, అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పూజరి శ్రీకాంత్‌శర్మ రెండు గంటల పాటు లక్ష పసుపు కొమ్ములతో వాయినాల పూజలో కుంకుమ అర్చనలు చేసారు. మున్సిపల్ చైర్మన్ గందె రాధిక మాట్లాడుతూ హుజురాబాద్ ప్రాంతంలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని, అందరి క్షేమాన్ని కోరుతూ ఈ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించినట్లు రాధిక తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి కన్యక పరమేశ్వరి దేవాలయం చైర్మన్ కటకం శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం నాయకులు, వాసవి మాత మహిళ సంఘం నాయకురాల్లు, సభ్యులు, ఆర్యవైశ్య మహిళ భక్తులు, సుమారు రెండు వందల మంది పాల్గొన్నారు.

## కోల్ ఇండియా ఒప్పందాలను సింగరేణిలో అమలు చేసేందుకు కృషి

గోదావరిఖని, ప్రభాతవార్త.

కోల్ ఇండియాలో ఒప్పందాలను సింగరేణిలో అమలు చేసేందుకు కృషి చేస్తామని బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు, స్టాండర్డ్‌డైజేషన్ కమిటీ సభ్యులు యాదగిరి సత్తయ్య అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2ఎ గనిపై సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ గేట్ మీటింగ్ సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొగ్గు గని కార్మికులకు మెరుగైన ఒప్పందాలు, ప్రమోషన్ పాలసీలు, అలవెన్సులపై ఆదాయ పన్ను రియంబర్స్‌మెంట్ కల్పిస్తామని స్పష్టమైన హామీ ఇస్తున్నామని, ఈ నెల 27న జరిగే ఎన్నికల్లో కాగడా గుర్తుపై ఓటు వేసి బిఎంఎస్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల హరిణ్, వై.సారంగపాణి, మాదాసు రవీందర్, సాయవేణి సతీష్, తాట్ల లక్ష్మయ్య, సంగాని సాంబయ్య, పెంచాల వెంకటస్వామి, తుమ్మ గట్టయ్య, రాపోలు వజ్ర వేణు, మహాత్మ లింగయ్య, చీకట్ల మల్లేశం, బండి మైపాల్, ఎల్లావుల కోటయ్య, కుమ్మరి



# సింగరేణి ఆదాయ పన్ను మినహాయింపు చేయిస్తాం

- వారసత్వ ఉద్యోగాలు యథావిధిగా కొనసాగిద్దాం
- స్వంత ఇంటి కల సాకారం చేస్తాం
- 20లక్షల వడ్డీ లేని రుణాలు అందిస్తాం
- మెడికల్ దందాలు ఆపివేసి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు
- ఐఎన్‌టియుసి గెలిస్తే సమస్యలన్ని పరిష్కరిస్తాం
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్



గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి కాలరీస్ సంస్థలో ఐఎన్‌టియుసి కార్మిక సంఘాన్ని గెలిపిస్తే కార్మికులకు ఆదాయ పన్ను మినహాయింపు చేయిస్తామని రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ అన్నారు. సింగరేణి కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల నేపథ్యంలో ఆయన సోమవారం నాడు గోదావరిఖనిప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన సింగరేణి కార్మికులకు ఐఎన్‌టియుసి అనేక సంవత్సరాల నుంచి కార్మిక రంగంలో పని చేస్తుందని తెలిపారు. ఐఎన్‌టియుసిని ఈ సారి గెలిపిస్తే కార్మికులు ప్రతి ఏటా వేలాది రూపాయలు చెల్లిస్తున్న ఆదాయ పన్ను మినహా యింపు చేయించి, మిలటరీ సైన్యంకు ఇచ్చిన గౌరవం కాంగ్రెస్ పార్టీ ఇస్తుందని ఆయన తెలిపారు. అలాగే కార్మికుల నుంచి అక్రమంగా వసూలు చేస్తూ కొనసాగిస్తున్న మెడికల్ దందాలు ఆపివేసి కార్మికు లకు తెలిపారు. సింగరేణి కార్మికుల చిరకాల కోరిక అయిన సొంత ఇంటి కలను సాకారం చేస్తామని అన్నారు. ప్రతి కార్మికునికి 250 గజాల ఇంటి స్థలం ఇచ్చి 20లక్షల రూపాయల వడ్డీ లేని రుణం అందిస్తామని రాజ్‌ఠాకూర్ తెలిపారు. గడిచిన పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్‌ప్రభుత్వం హయాంలో కార్మికుల నుంచి లక్షల రూపాయలు అక్రమంగా దోపిడీ చేసి కార్మికులను దోపిడీ చేశారని, ఇక నుంచి న్యాయంగా అన్ని వారసులకు అందజేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని ఆయన సింగరేణిలో నీతి, నిజాయితీతో కార్మిక హక్కులు నెరవేర్చడానికి కాంగ్రెస్ పార్టీ ఐఎన్‌టియుసిని నడిపిస్తామని ఆయన వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర మంత్రి, సీనియర్ నాయకులు శ్రీధర్‌బాబు సూచనల మేరకు సింగరేణిలో ఇక నుంచి నీతివంతమైన పాలన అందిస్తామని, ఈ సారి కార్మికులు ఐఎన్‌టియుసిని గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సింగరేణి ఎన్నికలు జరగకుండా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అడ్డుకున్నారని ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ గుర్తు చేశారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఐఎన్‌టియుసిని గెలిపిస్తే కార్మికుల సమస్యలు అన్ని పరిష్కారిస్తామని తెలిపారు. ఇంకా ఈ విలేకరుల సమావేశంలో ఐఎన్‌టియుసి నాయకులు ఎస్.నర్సింహా రెడ్డి, మారెల్లి రాజిరెడ్డి, పాతపల్లి ఎల్లయ్య యాదవ్, కె.బాలయ్య, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, ముస్తాఫా, పెద్దెల్లి ప్రకాష్, టి.యుగేందర్ తదితరులున్నారు.

# కెసిఆర్ పాలనలో క్రిస్టియన్ల సంక్షేమం

- మాజీ మంత్రి కొప్పుల, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి

గోదావరిఖని, ప్రభాతవార్త.

కెసిఆర్ పాలనలో క్రిస్టియన్ల సంక్షేమం, అభివృద్ధి జరిగిందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం గోదావరిఖనిలో గ్లోరియస్ చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవ సోదర సోదరీమణులు ఈ మాసం మొత్తం ఏసుక్రీస్తు ప్రార్థనలో ఉండి, ప్రపంచ మానవాళికి అంతా కూడా సుఖ శాంతులతో ఉండాలని ప్రతీ ఒక్కరి మేలును ప్రపంచ శాంతిని కోరుకుంటూ మరి ముఖ్యంగా ఈ మాసంలో ప్రార్థనలో నిమగ్నమై ఈ పర్వదినాన్ని పురస్క రించుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా అందరినీ కలుసుకొని ఈ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం చాలా ఆనందాన్ని ఇచ్చిందని అన్నారు. వారి వెంట నాయకులు దొమ్మేటి వాసు, నూతి తిరుపతి ఉన్నారు.



# కార్మికుల సొంతింటి కల నెరవేరాలంటే సిఐటియుని గెలిపించాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.




సింగరేణి కార్మికుల సొంతింటి కల నెరవేరాలంటే కార్మికుల పక్షనా పోరాడే సిఐటియుని గెలిపించాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి కోరారు. సోమవారం యైటింక్లయిన్‌కాలనీ ప్రెస్‌భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి కార్మికుల సమస్యలపై పోరాడుతూ అనునిత్యం వారి వెన్నంటి ఉండే సిఐటియుని గెలిపించాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. అలవెన్సులపై ఇన్‌కంట్యాక్స్ కార్మికులకు తిరిగి చెల్లించడం, మౌళిక సదుపాయాలు కల్పన, చదువుకున్న డిపెండెంట్ ఉద్యోగాలు చేస్తున్న బదిలీ వర్కర్స్ జనరల్ మజ్దూర్లను అదే స్థాయిలో పర్మినెంట్ చేయిస్తామని అన్నారు. డబుల్ బెడ్ రూం క్వార్టర్స్ నిర్మాణం కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ నెల 27న జరిగే ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్‌లోని 5వ నెంబర్ మీద ఉన్న ఉదయించే సూర్యుని గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షు, ఆర్జీ 2 బ్రాంచి ఉల్లి మొగిలి, ఎస్.వెంకన్న, కె.ప్రవీణ్ కుమార్, బి.సంతోష్, ఎస్.వెంకటేశ్వర్లు, సంపత్, నాగేశ్వర్, శ్రీహరి, సాంబ శివ రావు, వినయ్, రాకేష్, రాజేశం తదితరులున్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని క్రైస్తవులు పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సోమవారం యైటింక్లయిన్‌కాలనీ సిఎస్ఐ సెయింట్ జాన్స్ చర్చ్‌ని విద్యుదీపాలంకరణతో పశువుల పాకతో నూతన డెకరేషన్‌తో అలంకరించారు. ఉదయం 4గంటలకు రెవరెండ్ ఎం.సుందర్ ప్రార్థనతో కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసు క్రీస్తు జన్మదిన ఆవశ్యకతను వివరించారు. సమస్త మానవాళి రక్షణ కోసం క్రీస్తు జననం సంభవించిందని, సర్వలోకమంతా సంతోషాన్ని సమాధాన్ని నింపిందని, ఇదే స్ఫూర్తితో ప్రజలంతా సహోదర భావంతో మెలగాలని వాక్యోపదేశం చేశారు. ఈ సందర్భంగా సండే స్కూల్ విద్యార్థులు, స్త్రీ మైత్రి వారి గీతాలు, నృత్యాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు బి.పూర్ణాకర్, డి.అబ్రహం, జి.దేవ సహాయం, దయాకర్, బి.సామ్యూల్, కె.సుహాసినీ, బి.జ్యోతి, ఎం.శిల్ప, బి.సరిత, చర్చి సభ్యులు, క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పెద్దపల్లి వార్త



# అంతిమ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే విజ్జన్న

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



సుల్తానాబాద్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, వ్యాపారి రౌతు రవి పటేల్ ఆదివారం రాత్రి గుండెపోటుతో అకాల మరణం చెందగా, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు రైతు రవి అంతిమ యాత్రలో పాల్గొని వారికి నివాళి అర్పించి, వారి కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చి, పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. అంతిమయాత్రలో ఎమ్మెల్యేతోపాటు మాజీ సర్పంచ్ అంతటిఅన్నయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కౌన్సెలర్లు, లారీ ఓనర్ అసోసియేషన్‌లు, డ్రైవర్ అసోసియేషన్ సభ్యులు తదితరులున్నారు.

# అయ్యప్ప స్వాములకు అన్నదానం నిర్వహించిన ఎస్ఐ

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని శాస్త్రి నగర్‌లోని ఆంజనేయస్వామి దేవాలయం వద్ద అయ్యప్ప విరిలో సోమవారం సుల్తానాబాద్ ఎస్ఐ ఎర్రం సహస్ర విజయేందర్ దంపతులు, ఇందిరా ప్రియదర్శిని శ్యాంసుందర్ దంపతులు అయ్యప్ప స్వామి భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వాములు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్, మిట్టపల్లి మురళీలు అన్నదాతలకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వాములకు పండ్లు పంచి పెట్టారు. అన్నదాత నిర్వహకులకు గురుస్వాములు ఘనంగా సన్మానం చేశారు.

# రామగుండం ఏరియా లైన్ లారీ యాజమానుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం ఏరియా లైన్ లారీ యాజమానుల సంక్షేమ సంఘంలో ఈ నెల 24 ఆదివారం రోజున లారీ పార్కింగ్ యార్డ్‌లో లారీ యాజమానుల ఎన్నికలు జరిగాయి. నూతన కార్యవర్గం ఎన్నికల్లో లారీ యాజమానులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. అధ్యక్షులుగా కుందూరు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కడారి సంతోష్ రావు, ప్రధాన కార్యదర్శిగా గంటల దామోదర్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా గుర్లె బాబు రావు, కోశాధికారిగా పాకాల నర్సింహా రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు.



# జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపిక




చొప్పదండి ప్రభాతవార్త:

ఇటీవల స్కూల్ గెమ్స్ ఫేడరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆద్వర్యంలో రంగారెడ్డి వికారాబాద్ జిల్లాలో నిర్వహించినటువంటి రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన సన్‌రైస్ తైక్వాండో అకాడమీ కి చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించి ఈ నెల 30 నుండి జనవరి 5 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహించే జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఎంపికైన విద్యార్థులు అండర్ 14 ఇయర్స్ విభాగంలో సమీక్ష, అండర్ 17 ఇయర్స్ విభాగంలో లాస్యప్రియ, అండర్ 19 ఇయర్స్ విభాగంలో మదీహా, నాసిర్, రమ్య ఎంపిక అయ్యారు. ఎంపికైన విద్యార్థులను ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎస్‌జిఎఫ్ ప్రధాన కార్యదర్శి పి శ్రీనివాస్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా తైక్వాండో అద్యక్ష కార్యదర్శులు దొంతుల గంగారం, గందె సంతోష్, మనోహర్, శ్రీగాద సంతోష్, కోల నెవూరి సతీష్‌కుమార్, కోచ్‌లు ప్రకటలో అభినందనలు తెలిపారు

## ఘనంగా క్రిస్‌మస్ వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ఏసుక్రిస్తు జన్మదినం పురస్కరించుకుని క్రిస్‌మస్ పర్వదిన వేడుకలు సోమవారం గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. పలు గ్రామాలలోని చర్చీలలో క్రిస్‌మస్ కేక్ కట్ చేసి ప్రార్ధనలు నిర్వహించారు. ఒక్కరినొక్కరు క్రిస్‌మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల కేంద్రంలోని పాస్టర్ జోసెఫ్ మాట్లాడుతూ ఏస్‌క్రిస్తు పట్టుక గూర్చి వివరించారు. కార్యక్రమంలో దోసల చంద్రం, నాందేడ్ అనిల్‌కుమార్, దోసల మోషే, వెంకటేష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప శోభయాత్ర

గంభీరావుపేట, ప్రభాతవార్త:



అయ్యప్ప స్వామి శోభయాత్ర సోమవారం గంబీరావుపేట మండల కేంద్రంలో వైభవంగా జరిగింది. భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వాములు అయ్యప్ప స్వామిని గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగించారు. పెద్ద ఎత్తున భక్తులు, అయ్యప్ప స్వాములు స్వామివారి ఊరేగింపులో పాల్గొని స్వామి కృపకు పాత్రులయ్యారు. ఊరేగింపు అనంతరం అయ్యప్ప స్వామివారు స్వామివారి సన్నిధానానికి చేరుకున్నారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు జంగం విద్యాసాగర్, సత్యనారాయణ, నర్సింహరాజు, గొల్లపల్లి నాగరాజుగౌడ్, చేరాల అరవిందు, జంగిడి రాము, కుమార్, రేణికింది నాగరాజు, చేపూరి కృష్ణలతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ద్వజస్థంభ ప్రతిష్ట

రామడుగు ప్రభాతవార్త:



మండలంలోని వెదిర గ్రామంలోని దత్తాత్రేయ దేవాలయంలో అత్యంత వైభవంగా ద్వజస్థంభ ప్రతిష్ట, నవగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు సోమవారం వైభవంగా జరిగాయి. మయూరగిరి పీఠాధిపతులు శ్రీమాన్ శ్రీ నమిలికొండ రమణాచార్య స్వామి వారి ఆద్వర్యంలో ఉదయం నుండి పూజలు యాగాలతో పాటు స్వామికి ఫల, పుష్ప పంచామృత అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు దేవాలయ కమిటి సభ్యులు తీర్థ ప్రసాద వితరణ అన్నదానాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బండారి చంద్రయ్య, విగ్రహ దాతలు సుధాగోని గణేష్, ద్వజ స్తంబదాతలు కంకణాల లక్ష్మిపతి రమాదేవి, నవగ్రహ దాతలు గణేష్, దేవదాస్, స్వామి రామకృష్ణ పండితులు పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పాల్గోన్నారు.

## మండలంలో ఘనంగా ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు

ఎలిగేడు,ప్రభాతవార్త :



ప్రజలకు రక్షకుడిగా జన్మించిన ఏసుక్రీస్తు జన్మించిన వేడుకల్ని మండలంలోని అన్ని గ్రామాల్లో భక్తులు సంతోషంగా జరుపుకున్నారు. ప్రొద్దున నూతన వస్త్రాలు ధరించి చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. శాంతి,దయా,కరుణ,సహనానికి గుర్తుగా ఏసుక్రీస్తు జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయంగా ఉంటుందన్నారు. ప్రత్యేక పూజలు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు,భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

రుద్రంగి ప్రభాతవార్త:

రుద్రంగి మండలంలో క్రిస్మస్ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. రుద్రంగి మండల కేంద్రంలోని చర్చిలో పాస్టర్లు, క్రైస్తవ సోదరులు కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాస్టర్లు, క్రైస్తవ సోదరులు మాట్లాడుతూ శాంతి కోసం పరితపించిన వ్యక్తి ఏసు అనీ, ఆయన అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ శాంతి కోసం నడువాలన్నారు. క్షమా గుణం చాలా గోప్పదని, ఒక వ్యక్తి హింసించిన తిరిగి వ్యక్తిని ప్రేమించాలని చెప్పింది ఏసుక్రీస్తన్నారు. ప్రతి ఒక్కరు సేవభావాన్ని అలవరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.



# చొప్పదండి వార్త



## ఘనంగా క్రిస్‌మస్ వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని హోలీ షాలోమ్ చర్చి బిషప్ డా. గుండేటి శాంతికుమార్ ఆద్వర్యంలో క్రిస్‌మస్ ఆరాధనలు ఘనంగా జరిగాయి. లోక రక్షకుడిగా యేసుక్రీస్తు ప్రభువు జన్మదినం ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. ప్రభువు బోధించిన శాంతిమార్గంలో నడిచి ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని బిషప్ శాంతికుమార్ ఉపదేశించారు. అనంతరం పాటలు, ఆరాధనలు, ప్రార్థనలు నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్‌ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ ముద్దం తిరుపతి, వందలకొలదిగా భక్తులు పాల్గొన్నారు.

## జ్ఞాన సరస్వతి ఆలయంలో ఘనంగా పూజలు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో ఆలయ బ్రహ్మోత్సవ వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా ఘనంగా పూజ కార్య క్రమాలు నిర్వహించారు. ఉదయం ఆలయంలో కుంకుమ పూజ కార్యక్ర మాన్ని నిర్వహించిన అనంతరం యంత్రాచ్చారణ దశావతార హోమము నిర్వహించారు. వేద పండితులు శ్రీ జగన్నాథం విష్ణువర్ధనాచార్యుల ఆద్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాలలో సింహచలం మురళీ ధరస్వామి పూజా కార్యక్రమాలను నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. భక్తులు అమ్మవారి సేవా కార్యక్రమాలు పాల్గొని దర్శించు కున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, శ్రీ బాష్యం నవ్యకుమార్‌లు భక్తులకు పూజా కార్యక్రమాలను నిర్వహించి ఆశీర్వచనాలను అందించారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు ఆలయ కమిటి సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

జూలపల్లి,ప్రభాతవార్త :

ఘనంగా క్రిస్మస్ వేడుకలు,ఈ మేరకు సోమవారం రోజున జూలపల్లి మండలంలోని కుమ్మరికుంట గ్రామంలో చర్చి ఆవరణలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులందరూ ఉదయం నూతన వస్త్రాలు ధరించి చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఐ.జయరాజ్,సంఘ సభ్యులు సంధి జయరాజ్,సంధి సునీల్,కొప్పుల అజిత్,దొంత పరంజ్యోతి,సంధి కిరణ్,దొంత ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి వేడుకలు

**రామన్నపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త:**



మండలంలో అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి వేడుకలను బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి నకిరేకంటి మొగులయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు మనం అంజయ్య పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చారకొండ మల్లికార్జునచారి బిజేవైఎం మండల అధ్యక్షులు అక్కినేపల్లి సైదులు, కిసాన్ మోర్చా అద్యక్షులు బండ మధుకర్‌రెడ్డి దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నకిరేకల్ సుదర్శన్ నాయకులు ముత్యాల స్వామి అంతటి వెంకటేష్, ముగ్గు నరసింహ,బట్ట రమేష్, నోముల శ్రీనివాస్, గోపగోని ధర్మరాజు, బైరబోయిన రమేష్, కాలేరు రామకృష్ణ, దావనూరి అజయ్,నోముల సుదర్శన్, నకిరేకంటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**బీబీనగర్, డిసెంబర్ 25 ప్రభాతవార్త**



బీబీనగర్ మండల వ్యాప్తంగా సోమవారం క్రిస్మస్ వేడుకలను క్రైస్తవ సోదరీ సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని పలు చర్చీల్లో క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పోటోళ్ల శ్యామ్‌గౌడ్, ఎంపిటిసి గోళి నరేందర్‌రెడ్డిలు వేడుకల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రిస్మస్ కేకులను కట్ చేసి శుభాకంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్యగౌడ్, కాసుల ఆంజనేయులు, పంజాల వెంకటేశం, కాసుల శంకర్ తదితరులున్నారు. అదే విధంగా కొండమడుగులో నిర్వహించిన క్రిస్మిస్ వేడుకల్లో చర్చీల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమాల్లో సర్పంచు కడెం లతా రాజేష్‌బాబు, ఉప సర్పంచు రంగ కృష్ణవేణి గోపాల్‌గౌడ్, కార్యదర్శి కేతావత్ అలివేలు, దేవస్థాన కమిటీ చైర్మన్ దేశం శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపిటిసి కడెం చంద్రశేఖర్, భువనగిరి స్వామి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు పంజాల ఆంజనేయులుగౌడ్, ఎండి.అప్రోజ్ అలీ, శివ, బాబు, శ్రీనివాస్, భాస్కర్, పంజాల రమేష్, పాండు తదితరులున్నారు.

# ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

**చౌటుప్పల్, డిసెంబర్ 25 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మండలంలో సోమవారం క్రిస్టమస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని లివింగ్ గాడ్ చర్చిలో నిర్వహించిన వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. చెడుపై మంచి సాధించిన విజయమే క్రీస్తు బోధనా అన్నారు. అదే విధంగా స్థానిక 8వ వార్డులోని ప్రేయర్ హౌస్ చర్చిలో క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కేక్ కట్ చేసి మున్సిపల్ చైర్మన్ రాజు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో సిఐ దేవేందర్, కౌన్సిలర్ సందగళ్ల విజయ సతీష్‌గౌడ్, కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, కొయ్యడ సైదులుగౌడ్, ఫాదర్ డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాజ్‌పాయ్ జయంతి వేడుకలు

**చౌటుప్పల్, డిసెంబర్ 25 ప్రభాతవార్త**

భారత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పాయి 99వ జయంతి వేడుకలను సోమవారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలో వాజ్‌పాయి జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో బిజెపి నాయకులు రామనగోని శంకరయ్య, ఊడుగు వెంకటేశం, గుజ్జుల సురేందర్‌రెడ్డి, దాసోజు భిక్షమాచారి, పోలోజు శ్రీధర్‌బాబు, కాసుల వెంకటేశం, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, గోశిక పురుషోత్తం, వనం ధనుంజయ్య, చీకూరి వెంకటేశం, ఎర్ర గణేష్, బండారు మహేందర్‌రెడ్డి, నల్ల అంజయ్య, కట్ట కృష్ణ, మహేశ్వర్‌రెడ్డి, దుర్గయ్య, గణేష్, శివకుమార్, మల్లేశం, నర్సిరెడ్డి తదితరులున్నారు.



# ఘనంగా మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి వేడుకలు

**చిట్యాల, డిసెంబర్ 25, ప్రభాతవార్త:**



బిజెపి చిట్యాల మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని మంత్రి అటల్ బీహారి వాజ్‌పేయి జన్మదిన వేడుకలు నిర్వహించారు. వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు పాల రవి, సుంచుశ్రీను, మంద వంశీ, పాల శివ, మేడి దశరథ, పోకల రాహుల్, సిద్దు, ఓంకార్ తదితరులు ఉన్నారు.

# పాపయ్యకు ఘన నివాళులు

**చిట్యాల, డిసెంబర్ 25, ప్రభాతవార్త:**



చిట్యాల మున్సిపాలిటీకి చెందిన ఎంఎస్‌ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ రుద్రవరం లింగస్వామి మాదిగ తండ్రి రుద్రవరం పాపయ్య ఇటీవల మృతి చెందారు. ఆయన దిశదన కర్మ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ చెరుకు సుధాకర్ గౌడ్ పాపయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లింగస్వామి కుటుంబాన్నీ పరామర్శించారు. వేముల ఎల్లన్న, ఎంఎస్‌ఎఫ్ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చేకూరి గణేష్ మాదిగ, గట్టు మల్లయ్య, ఎర్రసాని గోపాల్, గాదె లింగస్వామి, రుద్రవరం బాబు, మేడి శంకర్, రుద్రవరం రవీందర్, రుద్రవరం శ్రీకాంత్, గంగాపురం లింగస్వామి, తదితరులు ఉన్నారు.

# కోర్కల్ లో ముగిసిన గోపాల్ రెడ్డి స్మారకార్థం పోటీలు...

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండలం కోర్కల్ గ్రామంలో అదే గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి స్వర్గీయ కర్ర గోపాల్ రెడ్డి స్మారకార్థం రాష్ట్రస్థాయి షటిల్ పోటీలను నిర్వహించారు. అదే గ్రామానికి చెందిన యువ యూత నాయకులు కార్తీక్, రాకేష్, హరీష్‌లు శని, ఆదివారం రెండు రోజుల పాటు కోర్కల్ గ్రామంలో జరుగగా ముగింపు రోజు ఫైనల్ లో సింగిల్ విన్నర్ హుజురాబాద్ కు చెందిన చింటూ, సింగిల్ రన్నర్ కోర్కల్ కు చెందిన శివ, డబుల్ విన్నర్ శరత్, చింటూ, డబుల్ రన్నర్ హరీష్, ఆన్సర్ లు గెలుపొందగా విజేతలకు అతని కుమారులైన హరీష్ రెడ్డి, వినయ్ రెడ్డి లు స్పాన్సర్ చేయగా గోపాల్ రెడ్డి సతీమణి భారతి విజేతలకు నగదు తో ట్రోఫీలను బహుమతిగా అందజేశారు.

# ఇంట్లో విద్యుత్‌ఘాతం..

## పలు సామానులు దగ్ధం..

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో రామంచ ప్రవీణ్ ఇంట్లో సోమవారం విద్యుత్ ఘాతం సంభవించి ఇంట్లోని ల్యాప్‌టాప్, టివి, సోఫాతో పాటు మంచాలు కాలి బూడిద అయ్యాయని బాధితుడు ప్రవీణ్ ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై విద్యుత్ శాఖ అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించి తగిన న్యాయం చేయాలని కోరారు.

# వీణవంక మండలంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు..

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండల కేంద్రంతో మండలంలోని ఘన్ముకుల, ఎలబాక, మామిడాలపల్లి, చల్లూరు, నర్సింగాపూర్, బేతిగల్ తో పాటు పలు గ్రామాల్లో సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఘన్ముకుల లో షారోను ప్రార్థన మందిరంలో పాస్టర్ బండి రామలింగారెడ్డి, సంఘస్తుల ఆధ్వర్యంలో ఆ గ్రామ ఎంపిటిసి నాగిడి సంజీవ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హాజరైన సంఘస్థులకు 500 మంది చీరెలు, 300 మందికి టవల్స్, లుంగీలు పంపిణీ చేశారు. కాగా మిగతా గ్రామాల్లోని అయ్యావార్ల గీతాలాపానతో ప్రార్థన మందిరాలలో కేక్ కట్ చేసి ప్రత్యేక ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి వనమాల సాధావా రెడ్డి, సర్పంచ్ కాంతా రెడ్డి, విండో డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్, ఉప సర్పంచ్ దేవయ్య పాల్గొన్నారు.

## అయోధ్య అక్షింతల శోభాయాత్ర

మోతె, డిసెంబర్ 25, ప్రభాతవార్త: అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవం పురస్కరించుకొని దేశవ్యాప్తంగా పంపిణీ చేస్తున్న అక్షింతలు సోమవారం మండల కేంద్రానికి చేరుకున్నాయి. అయ్యప్ప భక్తులు అక్షంతలతో ఊరు బయట నుంచి శోభాయాత్రగా జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ రామాలయం వద్దకు చేరుకోగా రామాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. జనవరి 1 నుంచి 15 వరకు మండలంలోని ప్రతి గ్రామంలో ఇంటింటికి అక్షింతలు పంపిణీ చేయడం జరుగుతుందని అయోధ్య రామ మందిర ట్రస్ట్ జిల్లా సభ్యులు మెంచు నాగరాజు తెలిపారు. ఆలయ విగ్రహ ప్రతిష్ట రోజు ప్రతి ఇంట్లో దీపం వెలిగించాలని భక్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో



మండల కన్వీనర్ కావేటి బాగ్యయ్య, సర్పంచ్ మెట్టు అలివేలు, నారాయణరెడ్డి, అయ్యప్ప భక్తులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ పండుగ వేడుకలు

పెన్‌పహాడ్, డిసెంబర్ 25, ప్రభాతవార్త:



ఏసుక్రీస్తు పుట్టినరోజు పురస్కరించుకొని క్రైస్తవులు పవిత్రంగా నిర్వహించే క్రిస్మస్ పండుగను మండల కేంద్రంలోని చర్చలతో పాటు గ్రామాల్లోన్ని చర్చల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతారం గ్రామంలో క్రీస్తు ఆరాదన మందిరంలో మండల పాస్టర్ల పెలోషిప్ అధ్యక్షులు పేరాల రాజరత్నం, దూపాడు గ్రామ శివారులోని గ్రేస్ డైమండ్ ఇవాంజిలికల్ మినిస్ట్రీ వ్యవస్థాపకులు దేవతోటి జాన్ ప్రకాష్, అదేవిధంగా గ్రామంలోని ఎల్‌జిఆర్ మెమోరియల్ చర్చ్ పాస్టర్ గంటిపంగి రణపంగ నర్సయ్య, ఇమ్మానియేల్, పెన్‌పహాడ్ గ్రామంలోని తెలుగు బాప్టిస్ట్ చర్చ్ పాస్టర్ ఏసురత్నం, అదేవిధంగా గ్రామాల్లోని పాస్టర్లు రవి నాయక్, ఆనంద్, ఏలియా రాజ్, ఏలీషా, ఏసుక్రీస్తు బోధనలను బైబిల్ ప్రకారం అందించారు. లోక రక్షకుడైన మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలని తెలిపారు. అంతకుముందు క్రైస్తవులు ఏసుక్రీస్తు కీర్తనలను ఆలపించారు. అనంతరం ఆయా చర్చల్లో క్రీస్తు పుట్టిన రోజును పురస్కరించుకొని కేకులను కట్ చేసి క్రైస్తవులకు పంపిణీ చేశారు. అదేవిధంగా వివిధ చర్చల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ఏసుక్రీస్తు పుట్టుకపై నాటికలు ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలు పలువురికి ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో క్రైస్తవులు చలిగంటి రత్నకుమార్, స్వప్న, ఒగ్గు సామేల్, సుధా, బ్యూలా, మేరీ, యూనికె, కీర్తనకుమార్, అఖిల్, ఆకాంక్ష, దివ్య, దీవెన, ప్రసన్న, ఆనంద్, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

## దార్శనికుడు మాజీ ప్రధాని వాజ్‌పేయి:శ్రీనివాస్‌రావు

మిర్యాలగూడ, డిసెంబర్ 25 ప్రభాతవార్త



స్ఫూర్తి ప్రధాత దార్శనికుడు మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి అని బిజెపి రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు అన్నారు. సోమవారం వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకొని భారతీయ యువమోర్చ కార్యవర్గ సభ్యుడు చిల్లంచర్ల అభి అధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని అయన ప్రారంభించారు. అనంతరం శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ దేశ సమగ్రతకు కట్టుబడి సుస్థిర పాలన అందించిన గొప్ప నాయకుడు వాజ్‌పేయి అన కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్దమాం భరత్, వెంకన్న, పట్టణ కార్యదర్శులు చిలుకూరి శ్యామ్, బంటు గిరి, ఎడ్ల రమేష్, యువమోర్చా పట్టణ నాయకులు నవీన్, అశోక్, సాయి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేత

నూతనకల్, డిసెంబర్ 25, ప్రభాతవార్త:



మండల పరిధిలోని పేదనెమిలా గ్రామానికి చెందిన చిప్పలపల్లి అభినయ్‌కి ఐఐటి ముంబైలో ప్రదమ సంవత్సరం చదువుతుండడంతో కాలేజి పీజుకు డబ్బుబలు లేకపోవడంతో దాతలు ముందుకు వచ్చి ఆ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని మాధ్యమాల్లో పెట్టడంతో స్పందించిన నూతనకల్ ఎంపీటీసీ పన్నాల రామమల్లారెడ్డి సోమవారం ఆ విద్యార్థికి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. వారికి విద్యార్థి కృతజ్ఞతలు తెలియజేశారు.

## క్రీస్తు జననం మానవ రక్షణ కోసమే

పెన్‌పహాడ్, డిసెంబర్ 25, ప్రభాతవార్త: యేసుక్రీస్తు ఈ లోకంలోకి మానవుల రక్షణ కోసమే జన్మించాడని పాస్టర్ గంటెపంగి ఇమ్మానుయేల్ అన్నారు. దూపహడ్ గ్రామంలోని ఎల్‌జెఆర్ మెమోరియల్ తెలుగు బాప్టిస్ట్ చర్చి నందు క్రిస్మస్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాక్యసందేశం చేశారు. లోక రక్షకుడు యేసుక్రీస్తు అని ఆయన జననం సమస్త మానవాళికి ఆశీర్వాదమని తెలిపారు. ఆయన ద్వారానే నిత్యమైన జీవము, మార్గం, సత్యం, కలుగుతాయని పేర్కొన్నారు. అనంతరం పలువురికి అందించిన కేక్‌లను కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. నన్నెపంగ శ్రీను కృష్ణవేణిల దంపతులు వృద్దుల సౌకర్యార్థం అందించిన స్వెటర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టరమ్మ గంటెపంగి రజిని ఇమ్మానుయేల్, సంఘ అద్యక్షులు నన్నెపంగ ఇశ్రాయేల్ గంటెపంగి మాతంగి రవి, ట్రెజరర్ గుగ్గిల్ల సతీస్, సభ్యులు గుగ్గిల మత్తయి, మేకల సమూయేలు, యోహాన్, అరవింద్, మదు, విజయ్, సాంసన్, సాగర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవ మహిళలకు చీరెల పంపిణీ

పెన్‌పహాడ్, డిసెంబర్ 25, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని తెలుగు బాప్టిస్ట్ చర్చ్‌లో గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ దంపతులు ఒగ్గు సతీస్ స్వప్న క్రైస్తవ మహిళలకు సొంత నిధులతో ఏసుక్రీస్తు పుట్టిన రోజు క్రిస్మస్ సందర్భంగా చీరలను పంపినీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీస్తు పుట్టుక ప్రతి ఒక్కరికి శుభ సూచకమని లోక రక్షణార్థం ఏసుక్రీస్తు పుట్టారని ఆయన మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలన్నారు. క్రైస్తవ పేద మహిళలకు దుస్తులు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఏసురత్నం, సంఘ అద్యక్షులు ఒగ్గు సామేల్ సుధా, ఆకాంక్ష, అఖిల్, భరత్‌కుమార్, శోభా, కట్ల కమలమ్మ, వెంకటమ్మ, ప్రమీల, రజిత, కావేరి, కాషాయ్య, జానకిరాములు, కలమ్మ, రవి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ఆలేరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త:



ఆలేరు పట్టణ కేంద్రంలో క్రిస్మస్ వేడుకలు పురస్కరించుకొని సోమవారం ఆలేరు మండల కేంద్రం గుండ్లగూడెం గ్రామంలో సీఎస్ఐ వేస్లీ చర్చ్ మున్సిపల్ పరిధిలో పలు చర్చ్‌లకు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. చర్చలలో పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు మార్గం శాంతి మార్గం అని, క్రీస్తు చూపించిన బాటలో ప్రతి నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రభాకర్, మార్క్, టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, ఆలేరు పట్టణ అధ్యక్షులు ఎంఎ ఏజాజ్, రాష్ట్ర ఓబిసి కార్యదర్శి ఎగ్గిడి శ్రీశైలం, సింగల్ విండో డైరెక్టర్ సాగర్‌రెడ్డి, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆలేరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త:



ఆలేరు పట్టణ కేంద్రంలో ఉన్న శ్రీరామకృష్ణ విద్యాలయం 1998/99 సంవత్సరం పదవ తరగతి చదివిన విద్యార్థిని, విద్యార్థులు ఆదివారం రోజున స్తానిక పద్మావతి గార్డెన్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు దాదాపు 25 సంవత్సరాల తరువాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవదులు లేకుండా పోయాయి. తమ వంతుగా గురువులను గౌరవించి మొమెంటుతో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జూకంటి కవిత, ఎండీ గౌస్య, లక్వారపు సంద్య రాణి, మంద బాగ్య, ఎండి హంజాత్, కుండే స్వామి, మొరిగాడి దినకర్, దీపక్‌రెడ్డి, పుట్ట శ్రీను, స్వామి, బీదని సంతోష్, చెంకూరి ప్రదీప్, ఎలుకపాటి బానుప్రకాస్, భారత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు పంపిణీ

ఆలేరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త:



మాజా ప్రధాని బారతరత్న అటల్ బిహారీ వాజ్పెయి జయంతి వేడుకలు పురస్కరించుకొని సోమవారం రోజున స్తానిక ప్రభుత్వ దావఖానలో బిజెపి జిల్లా కమిటీ సభ్యులు పసుపునూరి వీరేశం ఆద్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు బడుగు బహంగీర్, తోట మల్ల్య, కటకం రాజు, పత్తి రాములు, కల్లెం రాజు, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

# యేసు క్రీస్తు బోధనలు మానవులందరు ఆచరించాలి

## - జడ్పీ చైర్మన్ పుట్ట మధు

మంథని - ప్రభాతవార్త

యేసుక్రీస్తు సేవలు మానవులందరు ఆచరించదగినవని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. సోమవారం క్రిస్మస్ పండుగ సందర్భంగా స్థానిక శ్రీపాదకాలనిలోని సియోను ప్రార్థనా మందిరంలో ఆయన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. తొలుత కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతి కరుణ సహనం ప్రేమ విలువలను ప్రపంచానికి చాటిన యేసు క్రీస్తు బోధనలు విశ్వమానవ సహోదరత్వానికి దోహదం చేశాయన్నారు. క్రీస్తు భోధనల్లో శత్రువునైనా క్షమించే గొప్పతత్వం ఉందన్నారు. యేసు క్రీస్తు దీవెనలు ప్రజలందరికి లభించాలన్నారు. ఈసందర్భంగా దైవజనులు జగన్ క్రిస్మస్ ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ వల్లూరి ప్రభాకర్, పెంద్రు ప్రసన్న కుమార్, సంఘం పెద్దలు అంకరి కుమార్, మంథని ప్రసాద్, చింతకుంట్ల ప్రేమ్‌కుమార్, అందె రమేష్, ఈర్ల సదానందం, రామగిరి ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

**లోక రక్షకుడు యేసు ప్రభువు:**

లోక రక్షకుడు యేసు ప్రభువని ప్రపంచాన్ని మంచి మార్గంలో ఉంచటానికి యేసు ప్రభువు జన్మించాడని మంథని మున్సిపల్ కౌన్సిలర్



పెంద్రు రమ సురేష్‌రెడ్డి అన్నారు. సోమవారం శ్రీపాదకాలనిలోని సియోను ప్రార్థనా మందిరంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె కేక్‌కట్ చేసారు. అంనంతరం మాట్లాడుతూ బేత్లెం నగరంలో యేసు ప్రభువు జన్మించి లోక రక్షకుడిగా ఎదిగాడని యేసు ప్రభువు ప్రపంచానికి శాంతి, ప్రేమను పరిచయం చేశాడన్నారు. యేసు క్రీస్తు దీవెనలు అందరికి లభించి ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు శశిభూషణ్ కాచే, ఫాస్టర్లు వల్లూరి ప్రభాకర్, ప్రసన్నకుమార్, సంఘం పెద్దలు అంకరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం ఎన్గల్ గ్రామం మీదుగా అక్రమంగా ఇసుక తరలిస్తుండగా ట్రాక్టర్‌ను సోమవారం చందుర్తి పోలీసులు పట్టుకున్నారు. పోలీసు వాహనాన్ని చూసి డ్రైవర్ ట్రాక్టర్‌ను వదిలి పెట్టడంతో ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# గ్లోరియస్ మినిస్ట్రీ చర్చిలో మేరక్క ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని వివిధ వార్డు చర్చిల్లో క్రైస్తవ కుటుంబాలు ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నాయి. ఇందులో భాగంగా గౌతమీనగర్‌లోని గ్లోరియస్ మినిస్ట్రీస్ చర్చిలో మేరక్క ఆధ్వర్యంలో ఘనంగా యేసు క్రీస్తు జన్మదిన వేడుకలు క్రైస్తవ కుటుంబాల మధ్యలో ఘనంగా జరిపారు. ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ హాజరై క్రిస్మస్ కేక్ కట్ చేశారు. అక్కడ ఉన్న క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. గ్లోరియస్ మినిస్ట్రీకి వచ్చే కుటుంబాల అందరి ఆశీర్వాదం, మేరక్క ప్రార్థనలు, పాస్టర్ల ప్రార్థనలు తనకు గెలుపునిచ్చాయని, సర్వమత నాయకులు తన గెలుపు కోసం పూజలు, ప్రార్థనలు చేసి, రామగుండం ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించారని అన్నారు. రామగుండం నియోజక వర్గ అభివృద్ధికి తన సాయశక్తుల కృషి చేస్తానని, ప్రతి కైస్తవ కుటుంబానికి



అండగా ఉంటానని అన్నారు. కార్యక్రమంలో కార్పోరేటర్లు మహంకాళి స్వామి, ఎండి.ముస్తాఫా, నాయకులు బెంద్రం రాజిరెడ్డి, నెలకంటి రాము, భూషణ్, ఎంఆర్‌పిఎస్ నాయకులు రాజు, కన్నూరి శంకర్, పాస్టర్స్ నిరీక్షణ్, జోసెఫ్, సెబాస్టియన్ ఫ్రాంక్, బ్రదర్ సన్నీ, కంతి వినోద్, ఈదునూరి రవి, దూళికట్ట సతీష్, విపుల్ తదితరులున్నారు.

# ఘనంగా ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు

ముస్తాబాద్, ప్రభాతవార్త.



క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్తాబాద్ మండల వ్యాప్తంగా క్రైస్తవులు వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ముస్తాబాద్ మండలంలోని పలు గ్రామాలలో క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు అట్టహాసంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఉదయం నుంచే చర్చిలలో పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ఏసు క్రీస్తు సువార్తను వివరించారు. క్రైస్తవులు, చిన్నారులు వివిధ వేషాధారణలతో ఏసు ప్రభువు గొప్ప తనాన్ని తెలిపారు. ఈ సందర్భంగా పాస్టర్లు మాట్లాడుతూ డిసెంబర్ 25న లోక రక్షకుడైన ఏసు క్రీస్తు జన్మదినం కాబట్టి చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేసి కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. లోక రక్షకుడైన ఏసు క్రీస్తు ప్రజలందరినీ చల్లగా చూడాలని, ఆయన కృప అందరిపై ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం చర్చిలలో అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు పెద్ద ఎత్తున క్రైస్తవులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో విద్యార్థి మృతి..

కోనరావుపేట,ప్రభాతవార్త:

గుండెపోటుతో ఓ విద్యార్థి మృతి చెందిన సంఘటన కోనరావుపేట మండలం నిజామాబాద్‌లో విషాదాన్ని నింపింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ గ్రామానికి చెందిన తాళ్లపల్లి శంకర్,సరితలకు యశ్వంత్,సుశాంత్ ఇద్దరు కుమారులు ఉన్నారు. చిన్న కుమారుడు తాళ్లపల్లి సుశాంత్ (13)ముస్తాబాద్ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. ఇటీవల ఇంటికి వచ్చిన సుశాంత్ సోమవారం అస్వస్థతకు గురికావడంతో సిరిసిల్ల ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు గుండెపోటుతో అప్పటికే మృతి చెందాడని తెలిపారనారు. చిన్న వయస్సు లోనే కానరాని లోకాలకు వెళ్లిన కుమారుడిని చూసిన తల్లిదండ్రులు రోధిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచ్ కేతిరెడ్డి అరుణ, వైస్ ఎంపీపీ వంగపల్లి సుమలతలు కోరారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



పట్టణంలో క్రిస్మస్ వేడుకలను సోమవారం చంద్రపేట,బేతస్థ చర్చ్, సిఎస్ఐ చర్చిలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ,మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపారు.క్రైస్తవులకు అభివృద్ధికి గత ప్రభుత్వంలో ఎంతో కృషి చేశాడని అన్నారు.ప్రభుత్వం ఆధ్వర్యంలో బట్టలను విందు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.యేసుకు మనకు చూపించి శాంతి,సత్యం ప్రేమ, దయకరుణ, సేవ మొదలైన మంచి మార్గాల ద్వారా మానవ జీవితం ఉన్నత ప్రమాణాలతో సాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గూడురి ప్రవిణ్, సూర దేవరాజ్, శ్యామ్ కల్వల తదితరులు పాల్గొన్నారు.

# దత్తాత్రేయ జయంతి ఉత్సవాలు

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 25 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని సాయిబాబా దేవాలయంలో షిర్డీ సాయిసమాజ్ ఆధ్వర్యంలో సోమవారం దత్త జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.రెండు రోజులపాటు జరిగే ఈ జయంతి ఉత్సవాల్లో మొదటిరోజు సాయిబాబా దత్తాత్రేయస్వాముల ఊ రేగింపు, ' కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మూడు మూర్తులకు చామంతి,మల్లెలతో ప్రత్యేక పూజాకార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి,షిర్డీ సాయిసమాజ్ సెక్రటరీ ఒరుగంటి నాగేశ్వరరావు,కోశాధికారి తోడుపునూరి శేఖర్,జాయింట్ సెక్రటరీ ఆకుల రాము,గుండా రమేష్,పొలిశెట్టి వెంకటేశ్వర్లు,మైలవరం నాగే శ్వరరావు,గోపయ్య,ప్రతాప్‌రెడ్డి,సీతారామయ్య,అనంతరాములు,సైదారత్నం,ఒరుగంటి రాజ్యలక్ష్మి,వంకాయల పద్మావతి, సుజా తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధానమంత్రి వాజ్‌పేయి జయంతి వేడుకలు

హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 25 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని బిజెపి కార్యాలయంలో మాజీ ప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలను సోమవారం పట్టణపార్టీ అధ్యక్షుడు ఇంటి రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.దేశానికి వాజ్‌పేయి చేసిన సేవలు మరువలేమన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్య వర్గసభ్యులు దేనుమకొండ రామరాజు,గుండా గోపి,కొల్లోజు నాగేంద్రాచారి,పిల్లి నగేష్,మురళి,నాగరాజు,రామకృష్ణ పాల్గొన్నారు.

# శాంతిస్థాపన ఏసు చూపిన మార్గం నడవాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



శాంతిస్థాపన ఏసు చూపిన మార్గం నడవాలని పెద్దపల్లి బీఎస్పీ అసెంబ్లీ ఇన్‌ఛార్జి దాసరి ఉష అన్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని జరిగిన వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. పట్టణ కేంద్రంలో న్యూ బిలీవర్స్ చర్చిలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న ఆమె క్రైస్తవ సోదరులను ఉద్దేశించి మాట్లాడారు. ముందుగా చర్చిలో పాస్టర్స్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచారు. ఈ సందర్భంగా దాసరి ఉషను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏసు చూపిన మార్గాన్ని ప్రతీ ఒక్కరూ పాటించి, సమాజంలో శాంతి స్థాపనకు ముందుకు సాగాలని అన్నారు. అనంతరం క్రైస్తవులకు ఆమె క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఎస్పీ పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు రామీల శారద, బిసి సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షులు శిరవేణి స్వప్న తదితరులున్నారు.

# రాజన్న ఆలయం భక్తజన సంద్రం

**మొదటి పేజీ తరువాయి...**

- వరుస సెలవులు రావడంతో పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు
- భక్తుల రద్దీతో కిక్కిరిసిన ఆలయ ప్రాంగణాలు





**వేములవాడ, ప్రభాతవార్త:** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. వరుసగా మూడు రోజులు సెలవు దినాలు కావడంతో వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. ఆలయంలోని క్యూలైన్లన్ని భక్తులతో నిండిపోయాయి. భక్తులు ధర్మగుండం వద్ద పుణ్య స్నానాలు ఆచరించి, క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల రద్దీతో అభిషేకాలు రద్దు చేశారు. కల్యాణ కట్టలో తలనీలాలు సమర్పించుకున్నారు. ఆర్జిత సేవలైన స్వామివారి నిత్య కల్యాణం, సత్యనారాయణ వ్రతాలు, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి దర్శనానికి దాదాపు 5గంటల సమయం పట్టింది. భక్తుల వాహనాలతో పార్కింగ్ ప్రదేశం నిండిపోయింది. దాదాపు 50వేల పైచిలుకు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# శ్రీ మహాశక్తి దేవాలయంలో నేడు అయ్యప్ప స్వామి పడిపూజ

- పడిపూజ మహోత్సవానికి ముస్తాబైన శ్రీ మహా శక్తి ఆలయం



**కరీంనగర్ కల్చరల్,ప్రభాతవార్త:** కరీంనగర్‌లోని మహిమాన్విత అమ్మవార్ల దివ్యక్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయంలో మంగళవారం సాయంత్రం 6 గంటలకు జగద్గురరు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ విద్యారణ్య భారతి స్వామి వారి ఆశీస్సులతో, శ్రీ కావేటి పరమేశ్వర్ గురుస్వామి ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం, ఫల పంచామృతాభిషేకం, పుష్పాభిషేకం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడానికి ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. విద్యుత్ దీపాలతో, పూల అలంకరణలతో దేవాలయ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. అలాగే దత్తాత్రేయ జయంతి పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ మంగళవారం రోజున దేవాలయంలో జరిగే ఆయా పూజా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. సమస్త హిందూవులు, అయ్యప్ప స్వాములు పడిపూజ మహోత్సవంలో పాల్గొని ఆయ అయ్యప్ప స్వామి, దేవాలయ అమ్మవార్ల కృపకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# ఐఎన్టీయూసీ ని గెలిపించండి కార్మికులకు అండగా ఉంటాం

- సింగరేణి ఎన్నికల ప్రచారంలో మంత్రి శ్రీధర్‌బాబు



**రామగిరి-ప్రభాతవార్త:** కార్మికుల సొంతింటి కల, ఇన్కమ్‌టాక్స్ రద్దు, వారసత్వ ఉద్యోగాల కొనసాగింపు కోసం సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్టీయూసీ గడియారం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు అన్నారు. సింగరేణి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆర్జీ3 పరిధిలోని ఏఎల్‌పి, ఓసీపి1, ఓసీపి2 బొగ్గు గనుల్లో కాంగ్రేస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం ఐఎన్టీయూసీ తరపున మంత్రి శ్రీధర్‌బాబు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి కార్మికుల సొంతింటి కలను నిజం చేస్తామని, నూతన అండర్ గ్రౌండ్ బొగ్గు గనులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా డిపెండెంట్ కార్మికులకు డబ్బులు ఖర్చు కాకుండా ఉద్యోగాలు వచ్చే విధంగా కృషి చేస్తామని, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి హైపవర్ కమిటీని నియమించడం జరుగుతుందన్నారు. ఈ ఒక్కసారి ఐఎన్టీయూసీ ని గెలిపించాలని మంత్రిగా నేను ఎల్లవేళలా సింగరేణి కార్మికులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కాబట్టి సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్టీయూసీ గడియారం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని మంత్రి శ్రీధర్‌బాబు కార్మికులను కోరారు.

# విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభానికి గ్రహణం

- అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం
- నాణ్యమైనా విద్యుత్ సరఫరా లేక అవస్థలు
- యేడాదిగా ఎదురుచూపులు




**కోనరావుపేట,ప్రభాతవార్త:** ప్రభుత్వాలు మారిన విద్యుత్ సమస్యలను పట్టించుకునే వారే కరువయ్యారు. అందులో భాగంగా విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం పనులు పూర్తి చేసుకోని యేడాది గడుస్తున్నప్పటికి ప్రారంభానికి నోచుకోవడం లేదు. వినయోగదారులకు, రైతులకు నాణ్యమైనా విద్యుత్ సరఫరాల చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్‌కు ప్రారంభానికి గ్రహణం వీడడం లేదు. ఎందుకంటే యేడాదిగా పనులు పూర్తి చేసుకున్నప్పటికి ప్రారంభించడంలో విద్యుత్ అధికారులు మీనవేషాలు లెక్కిస్తున్నారు. గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం పనులు 2018లో ప్రారంభించి, యేడాది క్రితం పూర్తి చేసినప్పటికి, కొన్ని సాంకేతిక సమస్యలతో ప్రారంభించడంలో అలస్యం జరుగుతుంది. గత ప్రభుత్వంలో పనులు ప్రారంభించి, పూర్తి చేసినప్పటికి, కొత్త ప్రభుత్వంలోనైనా విద్యుత్ సబ్ స్టేషన్‌ను ప్రారంభిస్తారని వినియోగదారులతో పాటు, రైతులు గంపెడు ఆశతో ఎదురుచూస్తున్నారు. గ్రామంలో రైతులు పంటల సాగు కోసం ఎక్కువగా బోరు బావుల పై ఆధారపడి సాగు చేస్తుంటారు. దీంతో నాణ్యమైనా విద్యుత్ సరఫరా లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కొత్త ప్రభుత్వం ప్రత్యేకంగా విద్యుత్ సమస్య పై దృష్టి సారించడంతో, రైతుల్లో ఆశలు చిగురించాయి. త్వరలోనే విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభిస్తే, విద్యుత్ కష్టాలు పూర్తిగా తొలగనున్నాయని రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించి, విద్యుత్ సబ్ స్టేషన్‌ను వెంటనే ప్రారంభించాలని స్థానికులు కోరుతున్నారు.

**సబ్ స్టేషన్‌ను ప్రారంభించాలి : గంగుల ప్రశాంత్, ధర్మారం**



యేడాదిగా పనులు పూర్తి అయినప్పటికి, విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభించకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. కరెంట్ సరిగ్గా రాకపోవడంతో పంట పొలాలకు నీరందకా ఇబ్బంది అవుతుంది. ఎన్ని సార్లు సెస్ అధికారులు చెప్పిన పట్టించుకోవడం లేదు. ఇప్పుడైనా అధికారులు స్పందించి, వెంటనే సబ్ స్టేషన్ ప్రారంభించాలి.

వార్త
విలేకరులు
కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
జగిత్యాల జిల్లా : బుగ్గారం, గొల్లపల్లి
పెద్దపల్లి జిల్లా : ధర్మారం
సిరిసిల్ల జిల్లా : వీర్నపల్లి, బోయినపల్లి
కరీంనగర్ జిల్లా : కరీంనగర్ టౌన్, కరీంనగర్ క్రైం, హుజూరాబాద్ టౌన్, హుజూరాబాద్ రూరల్, సైదాపూర్, గన్నేరువరం
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364